
సాక్షి
అనంతపురం
శుక్రవారం । 12 । మే । 2023



టన్ను చీనీ రూ.37 వేలు

అనంతపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం టన్ను చీనీకాయలు గరిష్ట ధర రూ.37 వేలు పలికాయి.



సైబర్ నేరాలకు చెక్

సైబర్ నేరాలకు చెక్ పెడుతూ సామాన్యులకు అండగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం సైబర్ కవచ్ అనే విధానం తీసుకొచ్చింది. IIలో

గరిష్టం/కనిష్టం
40.7°/25.4°

జిల్లా అంతటా గురువారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు పెరిగాయి. వేసవితాపం, ఉక్కపోత అధికంగా ఉంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై అక్కడక్కడా వర్షం కురిసింది.

న్యూస్‌రీల్

టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో



బొమ్మనహాళ్: కర్ణాటక రాష్ట్రం హొస్పేట వద్ద ఉన్న తుంగభద్ర జలాశయానికి (టీబీ డ్యాం) వరద నీరు వచ్చి చేరుతోంది. జలాశయం సామర్థ్యం 100.855 టీఎంసీలు కాగా ప్రస్తుతం 3.030 టీఎంసీల నీరు ఉంది. ఎగువ ప్రాంతంలో వర్షాల కారణంగా ఇన్‌ఫ్లో 1,291 క్యూసెక్కులు మేర కొనసాగుతోంది. గత ఏడాది ఇదే సమయానికి 10.730 టీఎంసీల నీటి నిల్వతో 4,439 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది.

నేడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాక



అనంతపురం క్రైం: వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శుక్రవారం అనంతపురం రానున్నారు. ఈ మేరకు జిల్లా పార్టీ కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. పార్టీ నేతలతో నియోజకవర్గాల వారీగా ఆయన సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపింది. అనంతపురం రూరల్ మండలం నాగిరెడ్డి పల్లిలోని గ్రీన్ హుడ్స్ రిసార్ట్‌లో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రాయదుర్గం, తాడిపత్రి, ఉరవకొండ నియోజకవర్గాల సమావేశం, శనివారం గుంతకల్లు, కళ్యాణదుర్గం, అనంతపురం, శింగనమల, రాప్తాడు నియోజకవర్గాల సమావేశం ఉంటుందని ప్రకటనలో తెలిపారు.

హనుమా.. మము గనుమా..



గుంతకల్లు: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం దక్షిణాది హనుమజ్జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మూలవిరాట్‌ను శ్రీ గంధంతో అలంకరించారు. వేకువ జామునే అభిషేకం చేసి గంధంతో అందగా అలంకరించారు. సాయంత్రం ఆలయ ముఖ మండపంలో స్వామి ఉత్సవ విగ్రహాన్ని కొలువుదీర్చి వెయ్యి కట్టల తమలపాకులతో లక్షార్చన వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈఓ వెంకటేశ్వర్లు, ధర్మకర్త సుగణమ్మ, తదితరులున్నారు.

గిరిజన గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

అనంతపురం రూరల్: గిరిజన గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి ఈ నెల 30లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి అన్నాదొర ఓ ప్రకటనలో తెలిపారు. 3 నుంచి 9వ తరగతి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అనంతపురం బాలికల పాఠశాలలో 3వ తరగతికి 40 సీట్లు, 4వ తరగతికి 15, 5వ తరగతికి9, 6 వతగతి-5, 7, 8 తరగతుల్లో ఒక్కో సీటు చొప్పున ఖాళీగా ఉన్నాయన్నారు. బుక్కరాయసముద్రం, కళ్యాణదుర్గం, రాగులపాడు, ఉరవకొండ పాఠశాలల్లో సీట్లు ఉన్నాయన్నారు. 3వతరగతికి ప్రతి పాఠశాలలో ఎస్టీలకు 30, ఎస్సీ విద్యార్థులకు 05, బీసీలకు 02, ఓసీలకు-1, ఏజెన్సీ ఎంప్లాయీస్ కోటా విద్యార్థులకు-1 సీటు కేటాయిస్తామని పేర్కొన్నారు.



- ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నర్సుల సేవ
- కోవిడ్ సమయంలో అనన్య సామాన్యమైన సేవలు
- కరోనాతో కోలుకున్నాక మళ్లీ సేవకు అంకితం

నేడు ప్రపంచ నర్సుల దినోత్సవం

వారు మన ఇంట్లో కుటుంబసభ్యులు కాదు. కానీ, ఆస్పత్రిలో చేరితే మనకు అయినవాళ్లలా మారిపోయి సేవలందిస్తారు. ఒక్కోసారి కుటుంబ సభ్యులు కూడా మనకు చేయలేని పనుల్ని చేస్తారు. బాధలో ఉంటే ఓదారుస్తారు. ఏమీకాదంటూ ధైర్యం చెబుతారు. ప్రపంచాన్నే వణికించిన కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలకు సైతం తెగించి పనిచేసిన వారు మరెవరో కాదు నర్సులు. సిస్టర్ అని అందరూ పిలిచే ఆ నర్సమ్మల సేవలను గుర్తు చేసుకుంటూ నిర్వహించుకునే ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..

సేవల్లో అమ్మలు..!

అనంతపురం క్రైం: ఆస్పత్రిలో డాక్టర్లు అందించే వైద్యం ఎంత ముఖ్యమో, ఆ తర్వాత స్టాఫ్ నర్సులు చేసే సేవలు అంతే ముఖ్యం. రోగి అడ్మిషన్ పొంది డిశ్చార్జ్ అయ్యే వరకూ వారందించే సేవలు వెలకట్టలేనివి. కోవిడ్ ప్రబలిన భయానక పరిస్థితుల్లో సొంత కుటుంబ సభ్యులు కూడా పక్కన నిల్చునేందుకు భయపడిన పరిస్థితి. మృతి చెందిన వారినైతే ముట్టుకోని దయనీయం. అలాంటి విపత్కర పరిస్థితుల్లోనూ నర్సులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలందించారు. తమకెవరూ సరిలేరంటూ తెగువ చూపారు.

ఉమ్మడి జిల్లాలో 2 వేల మందికిపైగా..

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లోని ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, పీహెచ్‌సీలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో దాదాపు రెండు వేల మందికిపైనే స్టాఫ్‌నర్సులు పని చేస్తున్నారు. వివిధ రకాల సమస్యతో రోగి ఓపీకి వచ్చినప్పటి నుంచి అడ్మిషన్ అయ్యి డిశ్చార్జ్ అయ్యే వరకూ సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజనాస్పత్రి, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో స్టాఫ్‌నర్సులు అందించే సేవలైతే ఎంతో ప్రత్యేకమే. 70 శాతం కేసులు ఈ ఆస్పత్రులకే వస్తుండడమే అందుకు కారణం. జీజీహెచ్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో 435 మంది నర్సులు సేవలందిస్తున్నారు. కోవిడ్ సమయంలో దాదాపు 80 శాతం మంది స్టాఫ్‌నర్సులు కోవిడ్ బారిన పడ్డారు. 10 నుంచి 15 మంది వెంటిలేటర్లతో శ్వాస తీసుకునే వరకూ వెళ్లి ప్రాణాలతో పోరాడారు. కోలుకున్నాక మళ్లీ ధైర్యంగా కరోనా రోగులకు సేవలందించారు.

సేవలకు సర్కారు సత్కారం

కోవిడ్ సమయంలో నర్సులు అందించిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించింది. జిల్లా నర్సులందరి తరఫున ప్రస్తుతం గుంతకల్లు ఏరియా ఆస్పత్రిలో స్టాఫ్‌నర్సుగా విధులు నిర్వర్తిస్తున్న జ్యోతిమేరికి అవార్డు అందించింది.



మాజీ గవర్నర్ విశ్వభూషణ్ చేతుల మీదుగా వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకుంటున్న గుంతకల్లుకు చెందిన స్టాఫ్‌నర్సు జ్యోతిమేరి, చిత్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి (ఫైల్)

నేడు ఫ్లోరెన్స్ నైటింగేల్ విగ్రహావిష్కరణ

ఫ్లోరెన్స్ నైటింగేల్ ఇటలీ దేశానికి చెందిన ఓ నర్సు. తల్లి పేరు ఫ్రాన్సెస్ నైటింగేల్, తండ్రి విలియం. 1852లో ఐర్లాండ్‌కు వెళ్లిన ఆమె 1854–55లో క్రిమియాలో జరిగిన యుద్ధంలో గాయపడ్డ సైనికులకు విశేష సేవలందించారు. వారిరి ధైర్యం నూరిపోశారు. ఆమె సేవలకు గుర్తుగానే ఏటా ప్రపంచ నర్సుల దినోత్సవం నిర్వహించుకుంటున్నారు. ఈ సందర్భంగా అనంతపురం సర్వజనాస్పత్రి ఆవరణంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరుకానున్నారు.

సేవలో ఎంతో సంతృప్తి



రోగులకు ఆరోగ్య సేవలందించడంలో ఎంతో సంతృప్తి లభిస్తోంది. కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలకు మెరుగైన సేవలందించాం. నాతో పాటు ఎంతో మంది నర్సులు కోవిడ్ బారిన పడ్డారు. ఆ సమయంలో మనోధైర్యంతో ఉండి ఆరోగ్యంగా కోలుకుని మళ్లీ ఆస్పత్రిలో చేరి రోగులకు సేవలందించాం. నాకు కరోనా సోకినా.. అదృష్టవశాత్తు కుటుంబీకులు వైరస్ బారిన పడలేదు. రోగులు కోలుకుని బయటకు వెళ్లేటప్పుడు వారి కళ్లలో ఆనందం చూస్తే ఎంతో సంతృప్తి కలుగుతుంది.
– నీరజ, స్టాఫ్‌నర్సు, ఆత్మకూరు

ఆరోగ్యంతో ఇంటికి పంపడమే లక్ష్యం



రోగి అడ్మిషన్ అయ్యాక కోలుకునేలా చేసి ఆరోగ్యంగా ఇంటికి పంపడమే లక్ష్యంగా స్టాఫ్‌నర్సులు పని చేస్తారు. శస్త్ర చికిత్సల తర్వాత ఆరోగ్య సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం. కోవిడ్ సమయంలో కుటుంబీకులకు దూరంగా ఉండి సేవలందించాం. స్టాఫ్‌నర్సుల సేవలకు గుర్తుగా ఫ్లోరెన్స్ నైటింగేల్ విగ్రహాన్ని సర్వజనాస్పత్రి ఆవరణలో ఏర్పాటు చేస్తున్నాం.
– మంజు, గ్రేడ్ 1–నర్సింగ్ సూపరింటెండెంట్

'రూరల్ సబ్ రిజిస్ట్రార్' సిబ్బందిపై వేటు

- ఉద్యోగులందరినీ బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- కొత్త సబ్‌రిజిస్ట్రార్‌గా యూనస్

అనంతపురం టౌన్: అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న మొత్తం సిబ్బందిపై వేటు పడింది. కార్యాలయంలో పనిచేస్తున్న అందరినీ బదిలీ చేస్తూ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ మాధవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 27న రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు చేశారు. సబ్ రిజిస్ట్రార్ మహబూబ్ అలీ డ్రైవర్ వద్ద రూ.2.27 లక్షలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు పంపారు. ఈ క్రమంలోనే డీఐజీ మాధవి రెండు రోజుల క్రితం సబ్ రిజిస్ట్రార్ మహబూబ్ అలీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులిచ్చారు. అవినీతి అక్రమాలను సీరియస్‌గా పరిగణించిన రిజిస్ట్రార్ శాఖ అధికారులు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందిని ఏకమొత్తంగా బదిలీ చేశారు. సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శివ నారాయణను అనంతపురం డీఆర్ కార్యాలయానికి, హేమలతను పుట్టపర్తి కార్యాలయానికి, సురేష్‌బాబును డీఆర్ కార్యాలయానికి పంపారు. అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా శింగనమలలో పనిచేస్తున్న యూనస్‌ను బదిలీ చేశారు. సీకే పల్లిలో పనిచేస్తున్న షఫీతో పాటు యాడికిలో పనిచేస్తున్న హేమంత్‌ను అనంతపురం రూరల్ కార్యాలయానికి పంపుతూ ఉత్తర్వులు జారీ చేశారు.

విభిన్న ప్రతిభావంతులకు ఉచిత వసతి

- దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం రూరల్: 3వతరగతి నుంచి డిగ్రీ చదువుతున్న విభిన్న ప్రతిభావంతులు వసతి గృహాల ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఏడీ అబ్దుల్‌రసూల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతపురం నగరంలోని హెచ్చెల్సీ కాలనీలో ఏర్పాటు చేసిన బాలుర వసతి గృహంలో 100 సీట్లు, అరవింద్‌నగర్‌లోని బాలికల వసతి గృహంలో 50 సీట్లు ఉన్నాయన్నారు. ప్రవేశం పొందిన వారికి ఉచిత వసతి, భోజనంతో పాటు నోట్ పుస్తకాలు, కాస్మోటిక్ చార్జీలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

చిన్న,సన్నకారు రైతులకు శుభవార్త

- డ్రిప్, స్ప్రింక్లర్ల పంపిణీకి సర్కారు గ్రీన్‌సిగ్నల్
- ఆర్బీకేల్లో రిజిస్ట్రేషన్లు
- 12,500 హెక్టార్ల లక్ష్యం



అనంతపురం అగ్రికల్చర్: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతన్నలకు శుభవార్త చెప్పారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాయితీతో డ్రిప్, స్ప్రింక్లర్ల (బిందు, తుంపర) పంపిణీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఆర్‌బీకే వేదికగా రిజిస్ట్రేషన్లు ప్రారంభించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తొలివిడత జిల్లాకు 12,500 హెక్టార్లు కేటాయించారు. అవసరమైతే అదనపు కేటాయింపులు చేస్తారని సమాచారం. 5 ఎకరాల్లోపున్న రైతులకు డ్రిప్ యూనిట్లపై 90 శాతం రాయితీ వర్తించనుంది. 5 నుంచి 10 ఎకరాలు భూమి ఉన్న రైతులకు 70 శాతం రాయితీ ఇస్తున్నారు. ఇక.. ఐదు ఎకరాల్లోపున్న రైతులకు స్ప్రింక్లర్ సెట్లపై 55 శాతం, ఆపైన 12.50 ఎకరాల వరకు 45 శాతం రాయితీ వర్తించనుంది.

గతేడాది కంటే మించి..!

గతేడాది జిల్లాలో 11,079 మంది రైతులకు 13,897 హెక్టార్లకు రాయితీతో డ్రిప్, స్ప్రింక్లర్లు మంజూరు చేశారు. సూక్ష్మసాగు పరికరాల మంజూరులో గతేడాది అనంతపురం జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానం, దేశంలో ఆరోస్థానంలో నిలిపి అధికారులు శభాష్ అనిపించుకున్నారు. ఈ సారి అంతకు మించి రైతులకు పరికరాలు అందించాలనే లక్ష్యంతో ఏపీఎంఐపీ అధికారులు చర్యలు ప్రారంభించారు.

పారదర్శకంగా అమలు..

ప్రభుత్వం నుంచి అనుమతులు లభించిన నేపథ్యంలో డ్రిప్, స్ప్రింక్లర్లు కావాల్సిన రైతులు ఆర్‌బీకేల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏపీఎంఐపీ పీడీ జి.ఫిరోజ్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐఎస్ఐ గుర్తింపు కలిగిన 26 డ్రిప్ కంపెనీలు ఉన్నందున రైతులు కోరుకున్న వాటి నుంచి పరికరాలు అందిస్తామన్నారు. పట్టాదారుపుస్తకం, పొలం చెక్‌బందీ, వన్–బీ, ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, వ్యవసాయ విద్యుత్ బిల్లు తదితర వాటితో రిజిస్ట్రేషన్ చేసుకుంటే సీనియార్టీ వారీగా, ఎస్సీ ఎస్టీలకు ప్రాధాన్యత కల్పించి యూనిట్లు మంజూరు చేస్తామన్నారు. కలెక్టర్, జేసీ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ దరఖాస్తులను పారదర్శక పద్ధతిలో పరిశీలించి సకాలంలో పరికరాల మంజూరు, ఇన్‌స్టలేషన్, ట్రయల్‌రన్ చేస్తామని ఆయన పేర్కొన్నారు.

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి

అనంతపురం అగ్రికల్చర్: మూడు రోజులుగా సూరీడు సెగలు కక్కుతున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు 38 నుంచి 40 డిగ్రీలు మేర నమోదవుతుండగా.. రాత్రి ఉష్ణోగ్రతలు 24 నుంచి 29 డిగ్రీల మేర రికార్డవుతున్నాయి. రాత్రి ఉష్ణోగ్రతలు 27 డిగ్రీలు దాటితే దాని ప్రభావం తీవ్రంగా ఉంటుందని చెబుతున్నారు. గాలివేగం బాగా తగ్గిపోవడంతో వేసవితాపం తారస్థాయికి చేరుకుంది. పగలు, రాత్రి తేడా లేకుండా జనం ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్న పరిస్థితి. మరోవైపు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై అక్కడక్కడా తేలిక పాటి తుంపర్లు పడుతున్నాయి. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు గుమ్మఘట్ట, బొమ్మనహాళ్, కణేకల్లు, గుత్తి తదితర మండలాల్లో వర్షం కురిసింది.

'మోచా' ప్రభావం తక్కువే!

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మోచా' తుఫాను తీవ్ర తుపానుగా మారినా దాని ప్రభావం జిల్లాపై పెద్దగా ఉండదని రేకులకుంట వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.సహదేవరెడ్డి, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.అశోక్‌కుమార్ గురువారం విడుదల చేసిన బులెటిన్‌లో పేర్కొన్నారు. అయితే తుపానుతో సంబంధం ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాగల రెండు రోజులు జిల్లాకు తేలికపాటి వర్షసూచన ఉన్నట్లు తెలిపారు. ఉష్ణోగ్రతలు రెండు నుంచి 4 డిగ్రీల పెరగవచ్చని పేర్కొన్నారు.

రహదారులు సంస్కృతికి అద్దంపట్టాలి

- కలెక్టర్ గౌతమి ఆదేశం



అనంతపురం అర్బన్: రహదారులు సంస్కృతికి అద్దంపట్టేలా ఉండాలని కలెక్టర్ ఎం.గౌతమి సూచించారు. ప్రణాళిక సిద్ధం చేసుకుని రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టి రాష్ట్రానికే జిల్లాను రోల్‌మోడల్‌గా నిలపాలన్నారు. రహదారుల నిర్వహణపై కలెక్టర్ గురువారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్అండ్‌బీ, ఎన్‌హెచ్ఐ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో రహదారుల పరిస్థితి, భూసేకరణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రహదారుల నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. మరమ్మతుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. ప్రధాన కూడళ్లలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. జాతీయ రహదారుల మధ్యలో నిర్మించిన డివైడర్ల ప్రాంతం పచ్చదనంతో ఆహ్లాదంగా ఉండాలన్నారు. పూల మొక్కలను పెంచడంతో పాటు పూర్తిస్థాయిలో నిర్వహణ చేయాలన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ త్వరితగతిన చేపడతామని చెప్పారు. ఒక శాఖకు సంబంధించిన రోడ్లపై మరో శాఖ తవ్వకాలు జరిపి రోజులు తరబడి అలానే వదిలేయకూడదన్నారు. పనులు పూర్తైన వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. తమ నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ ఓబుళరెడ్డి, జాతీయ రహదారుల అథారిటీ అధికారులు పాల్గొన్నారు.

మాతా శిశు మరణాలు నివారించాలి

- డీఎంహెచ్ఓ డాక్టర్ వీరబ్బాయి



మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ డాక్టర్ వీరబ్బాయి

అనంతపురం క్రైం: మాతా శిశు మరణాల నివారణకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ వీరబ్బాయి తెలిపారు. గురువారం డీఎంహెచ్ఓ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో పుట్లూరు, నాగసముద్రం, చుక్కలూరు పీహెచ్‌సీ పరిధిలో జరిగిన మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, పసికందుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. పలువురు వైద్యాధికారులు, ఏఎన్ఎం, ఆశా, సూపర్‌వైజర్ల పనితీరును డీఎంహెచ్ఓ డాక్టర్ వీరబ్బాయి, డీఐఓ డాక్టర్ గంగాధర్ తప్పుబట్టారు. హైరిస్క్ కేసుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ముఖ్యంగా ప్రతి గర్భిణి ఇంటికి ఆశా, ఏఎన్ఎం వెళ్లి పరిస్థితులను ఎప్పటికప్పుడు వైద్యాధికారులకు తెలియజేయాలన్నారు. పౌష్టికాహారం ప్రయోజనాలను తెలియజేయాలన్నారు. దురాచారాలకు దూరంగా ఉండాలని చెప్పాలన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యంతోనే ప్రాణం పోయే పరిస్థితి ఉంటుందన్నారు. గర్భిణులు, బాలింతలు, శిశువులకు మెరుగైన సేవలందించడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం నోడల్ ఆఫీసర్, డాక్టర్ సుజాత, గైనకాలజిస్టు డాక్టర్ పార్వతి, చిన్నపిల్లల వైద్య నిపుణలు డాక్టర్ దినకర్, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించండి



బాధితులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమి

అనంతపురం క్రైం: బేలోడు గ్రామ బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ గౌతమి ఆదేశించారు. స్థానిక సర్వజనాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను గురువారం కలెక్టర్ పరామర్శించారు. గ్రామస్తులు గంగమ్మ, మారెక్క, లక్ష్మీదేవితో మాట్లాడారు. చిన్నపిల్లల వార్డులో అడ్మిషన్‌లో త్రిష, నితిన్ ఆరోగ్య పరిస్థితిని ఆరా తీశారు. ఐదుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డీఎంహెచ్ఓ డాక్టర్ వీరబ్బాయి, డీఐఓ డాక్టర్ యుగంధర్, ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రామస్వామి కలెక్టర్ గౌతమికి తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఎక్కడా చిన్నలోపం కూడా తలెత్తకుండా సేవలు అందించాలని సూచించారు. బాధితులు డిశ్చార్జ్ అయ్యే వరకూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు.

ప్రజారోగ్యంతోనూ నీచ రాజకీయాలా?

- బేలోడు ఘటనకు కలుషిత నీరు కాదు.. ఆహారమే కారణమని తేలింది
- ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి
- రాజకీయాల కన్నా ప్రజల ప్రాణాలే ముఖ్యమని స్పష్టీకరణ



బాధితులను పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, చిత్రంలో ఆర్డీఓ నిషాంత్ రెడ్డి

రాయదుర్గం: ప్రజల ఆరోగ్యం విషయంలోనూ నీచ రాజకీయాలకు పాల్పడడం దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి దుయ్యబట్టారు.గుమ్మఘట్ట మండలం బేలోడులో కలుషిత ఆహారం కారణంగా అస్వస్థతకు గురై రాయదుర్గం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని గురువారం కళ్యాణదుర్గం ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జ్ ఎస్ఈ జయకుమార్‌తో కలసి విప్ పరామర్శించారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించడంతో పాటు 24 గంటల పాటు పర్యవేక్షణలో ఉంచాలని డ్యూటీ వైద్యాధికారి మోహన్‌సాయిని ఆదేశించారు. అనంతరం బేలోడు గ్రామానికి చేరుకున్న విప్ కాపు వివిధ శాఖల జిల్లా అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్పంచ్ ఉమేష్ రెడ్డి, స్థానికులతో మాట్లాడారు.గ్రామ ప్రజలంతా బాగున్నామని, కలుషిత ఆహారం తినడం వల్లే కొందరు ఆస్పత్రిలో చేరాల్సి వచ్చిందని వారు వివరించారు. మృతి చెందిన కరియమ్మ కొంతకాలంగా అనారోగ్యంతోబాధపడుతోందని, ఈ క్రమంలోనే కలుషిత ఆహారంతో అస్వస్థతకు గురై మృతి చెందిందని తెలిపారు.

పాత ఫొటోలతో విషప్రచారం..

ఈ సందర్భంగా విలేకరులతో విప్ కాపు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేందుకు ప్రభుత్వ యంత్రాంగం పాటుపడుతుంటే ఓ వర్గం మీడియా మాత్రం వివాదాలు రాజేస్తోందని మండిపడ్డారు. బేలేడులో 3 రోజులుగా మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నారని, తాను కూడా నిత్యం వైద్యులతో మాట్లాడుతున్నానన్నారు. ఆస్పత్రిలో కోలుకుంటున్న వారికి కొంత నగదు కూడా అందించానన్నారు. ఇంత చేస్తున్నా పాత ఫొటోలు జోడించి తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. రాజకీయాల కన్నా ప్రజల ప్రాణాలే తమకు ముఖ్యమని, ప్రజారోగ్యం విషయంలో ఎక్కడా రాజీపడేది లేదని స్పష్టం చేశారు. ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ జయకుమార్ మాట్లాడుతూ కలుషిత ఆహారం తినడంతోనే గ్రామస్తులు కొందరు అస్వస్థతకు గురయ్యారన్నారు. నీరు కలుషితమైందంటూ ప్రచారం చేయడం భావ్యం కాదన్నారు. బాధితులంతా ఒకటి రెండు రోజుల్లో ఇంటికి చేరతారన్నారు. గ్రామంలో మెడికల్ క్యాంప్ కొనసాగుతుందని, ప్రజలంతా కొన్ని రోజులు వేడి ఆహారం, కాచి చల్లార్చిన నీరు తాగాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పీఎస్ మహేష్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బోయ మంజునాథ, బేలోడు రామాంజినేయులు ఉన్నారు.

డిప్లొమో కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం: సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో డిప్లొమో, పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమో కోర్సులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. మూడు సంవత్సరాల డిప్లొమో ఇన్ ప్లాస్టిక్ టెక్నాలజీ (డీపీటీ), డిప్లొమో ఇన్ ప్లాస్టిక్ మౌల్డ్ టెక్నాలజీ (డీపీఎంటీ) కోర్సులకు పదో తరగతి ఉత్తీర్ణత, లేదా పదో తరగతి చదువుతున్న వారు అర్హులన్నారు. రెండు సంవత్సరాల పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమో ఇన్ ప్లాస్టిక్ ప్రాసెసింగ్ అండ్ టెస్టింగ్ (పీజీడీ- పీపీటీ) కోర్సుకు బీఎస్సీ ఉత్తీర్ణులైన వారు, ఫైనలియర్ చదువుతున్న వారు అర్హులుగా పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కేటగిరి విద్యార్థులు రూ.250, ఓబీసీ, జనరల్ కేటగిరి విద్యార్థులు రూ.500 ఆన్‌లైన్‌లో చెల్లించి ఈ నెల 28 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. విజయవాడ, అనంతపురం కేంద్రాల్లో జూన్ 11 ఆదివారం సీఐపీఈటీ అడ్మిషన్ టెస్ట్–2023 ఆన్‌లైన్ విధానంలో ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జ్ఞానభూమి పోర్టల్ ద్వారా నిబంధనలు అనుసరించి అర్హులైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ సదుపాయం కల్పించిందన్నారు. వివరాలకు 6300147965 నంబర్‌ను సంప్రదించవచ్చు.

ప్రతీ సం॥ అత్యధిక Pass Percentage సాధిస్తున్న సంస్థ.
10th ఫెయిల్
తేజ
రఘువీర టవర్స్, అనంతపురము
9948567527, 9490859421
హాస్టల్ కలదు

10th ఫెయిల్
శేఖర్ కోచింగ్ సెంటర్
C/o. PRK జూనియర్ కాలేజ్, 3వ రోడ్డు, Opp. G.R. ఫంక్షన్ హాల్, ATP.
హాస్టల్ కలదు
9440045441, 9441551930

SOFTWARE JOBS కొరకు
JAVA & PYTHON కోర్సులకు
ADMISSIONS
★ 3 DAYS FREE DEMO CLASSES
★ 14+ years Real Time Experience Faculty
SAI INSTITUTION 14/402, Kamala Nagar, ANANTAPURAMU
డైరెక్టర్ : Y. Obi Reddy, 9059723829

క్లుప్తంగా

కాంట్రాక్ట్ ఉద్యోగి ఆత్మహత్య



మృతుడు శంకరరెడ్డి

కూడేరు: జబ్బు నయం కాకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... కూడేరు మండలం మరుట్ల–2 కాలనీకి చెందిన శంకరరెడ్డి (40) విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మూర్ఛవ్యాధితో బాధపడుతున్న ఆయన పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్నాడు. అయినా జబ్బు నయం కాలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది గురువారం ఉదయం భార్య వసంత, కుమారుడు తేజేశ్వరరెడ్డిని పొలం వద్దకెళ్లాలని.. కాసేపట్లో తాను కూడా అక్కడకు చేరుకుంటానని చెప్పి పంపాడు. ఎంత సేపటికీ భర్త రాకపోవడంతో చివరకు కుమారుడితో కలసి ఇంటికి భార్య చేరుకుంది. అప్పటికే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని విగతజీవిగా వేలాడుతున్న భర్తను చూసి గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకుని శంకరరెడ్డి మృతదేహాన్ని కిందకు దించారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ సత్యనారాయణ... అక్కడకు చేరుకుని ఘటనపై ఆరా తీశారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. కాగా, శంకర్‌రెడ్డి మృతి విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ గౌస్.. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. విద్యుత్ శాఖ తరఫున అందాల్సిన బెనిఫిట్స్‌ను సకాలంలో అందేలా చేస్తామని భరోసానిచ్చారు.

సైబర్ కవచ్... నేరాలకు చెక్

కుందుర్పి మండలం కదరంపల్లికి చెందిన మహిళా రైతు పుష్పలత... రెండు నెలల క్రితం స్థానికంగా ఉన్న కెనరాబ్యాంక్‌లోని తన ఖాతాలో రూ.36 వేలు జమ చేసింది. 15 రోజుల తర్వాత డబ్బు అవసరం కావడంతో బ్యాంక్‌కు చేరుకుని విత్‌డ్రాకు ప్రయత్నించింది. అయితే ఆమె ఖాతాలో రూ.2వేలు మాత్రమే నిల్వ ఉంది! ఈ విషయం బ్యాంక్ అధికారుల ద్వారా తెలుసుకున్న ఆమె కాసింత అసహనానికి గురైంది. బ్యాంక్ ఖాతాను పరిశీలించిన అనంతరం ఆమె ఆధార్ నంబర్ ఆధారంగా ఈ నెల 2న రూ.10వేలు చొప్పున మూడు పర్యాయాలు, మరోసారి రూ.4వేలు కలిపి మొత్తం రూ.34 వేలు డ్రా చేసినట్లు మేనేజర్ తెలిపారు. తన ప్రమేయం లేకుండా, తనకు ఎంత మాత్రం తెలియకుండా ఖాతాలోని నగదు మాయం కావడంపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అనంతపురం నగరానికి చెందిన రిషిత... బెంగళూరులోని ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తోంది. ఇటీవల సెలవుపై వచ్చిన ఆమెకు గత సోమవారం రాత్రి ఓ వ్యక్తి ఫోన్‌చేసి 'మీ ఖాతాలోని రూ.45 లక్షలు వేరే ఖాతాల్లోకి జమ అయిందని, ఆ మొత్తాన్ని తిరిగి మీ ఖాతాలోకి మళ్లించాలంటే రూ.5 లక్షలు తక్షణం తాను సూచించిన ఖాతాకు బదిలీ చేయాలని సూచించాడు. ఆ మాటల గారడీలో చిక్కుకున్న రిషిత వెంటనే నగదు బదిలీ చేసింది. అనంతరం తన ఖాతాను పరిశీలించుకున్న ఆమె తాను మోసపోయినట్లు గుర్తించి వెంటనే ఆగంతకుడి ఫోన్ నంబర్‌కు కాల్ చేసింది. అప్పటికే ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఈ రెండు ఘటనల్లో మోసపోయిన వారిలో ఒకరు సామాన్య రైతు కాగా, మరొకరు ఉన్నత విద్యావంతురాలు. ఆరుగాలం మండుటెండలో శ్రమించేది ఒకరైతే.. మేథోశక్తితో సాంకేతికతను అభివృద్ధి పరిచేది మరొకరు. ఆన్‌లైన్ మోసాలు... సైబర్ నేరాళ్లపై అవగాహన లేక ఒకరు... పూర్తి స్థాయి అవగాహన ఉండి మరొకరు దగాపడ్డారు. ఒకరి శారీరక కష్టం.. మరొకరి మేథో శ్రమను సైబర్ నేరగాళ్లు తెలివిగా దోచేశారు. ఈ తరహా నేరాలు జిల్లా వ్యాప్తంగా తరచూ ఎక్కడో ఒకచోట చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో ప్రజల డబ్బుకు భద్రత కల్పిస్తూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సరికొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. అదే 'సైబర్ కవచ్'. సైబర్ కవచ్ సేవలపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

- అనంత వాసులకు చేరువగా సైబర్ కవచ్
- అజ్ఞాత నేరగాళ్ల వలలో చిక్కకుండా చర్యలు

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: ఇటీవల సైబర్ మోసాలు పెరిగిపోయాయి. మొబైల్స్‌లో ఏవేవో యాప్‌లు వచ్చేస్తున్నాయి.. తెలియకుండానే సాఫ్ట్‌వేర్‌లు ఇన్‌స్టాల్ కావడంతో ఫోన్‌లో డేటాను కేటుగాళ్లు సేకరిస్తున్నారు. లింకులు, యాప్‌ల ద్వారా బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. ఇలాంటి మోసాలకు చెక్ పెట్టేలా... ఫోన్లలో తెలియని యాప్‌లు, వైరస్, మాల్‌వేర్‌ను గుర్తించి తొలగించేలా జగన్ సర్కార్ ప్రత్యేక చర్యలు తీసుకుంది.



రాష్ట్ర వ్యాప్తంగా కియోస్కీల ఏర్పాటు

చూసేందుకు ఏటీఎం మిషన్ తరహాలో ఉండే సైబర్ కవచ్ కియోస్కీలను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసేలా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నేషనల్ ఫోరెన్సిక్ యూనివర్సిటీ రూపొందించిన ఈ కియోస్కీలను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రతి జిల్లాకు మూడు చొప్పున అందజేస్తోంది. దీంతో జిల్లా పోలీసు కార్యాలయం, దిశ పోలీసు స్టేషన్, డీఎస్పీ కార్యాలయాల్లో ఈ మెషిన్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోని ఏ పౌరుడైనా వీటి సేవలు పొందవచ్చు. ఈ కియోస్కీల వినియోగంపై వినియోగదారులకు సాయపడేలా శిక్షణ పొందిన ఓ పోలీసు ఉద్యోగి ఉంటారు. వీటి ఫలితాలను బట్టి తర్వాతి రోజుల్లో ప్రముఖ బస్ స్టేషన్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో కియోస్కీలను ఏర్పాటు చేయనున్నారు.

మెరుగైన సేవలందిస్తాం



సైబర్ కవచ్ సేవలు త్వరలో జిల్లాలో అందుబాటులోకి తేనున్నాం. ఈ యంత్రాల ద్వారా మరింత మెరుగైన సేవలందించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. సాంకేతికంగా మరింత లోతుగా పని చేస్తూ సైబర్ నేరగాళ్ల ఉచ్చులోకి ప్రజలెవరూ చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటాం. ఆ దిశగా ప్రజలను చైతన్య పరుస్తాం.

– కె. శ్రీనివాసరావు, ఎస్పీ

చెట్టుపై నుంచి పడి రైతు మృతి



చాగంటి కరుణాకరరెడ్డి (ఫైల్)

రాప్తాడు: చెట్టుపై నుంచి కిందపడి ఓ రైతు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన మేరకు.. రాప్తాడు మండలం భోగినేపల్లికి చెందిన రైతు చాగంటి కరుణాకరరెడ్డి (58)కి భార్య సుశీల, ఇద్దరు కుమారులు ఉన్నారు. మామిడి సాగుతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గురువారం మధ్యాహ్నం తోటలోని చెట్టుపై కనిపించిన మాగిన పండును తినాలని ఆశపడి చెట్టు ఎక్కాడు. కాయ కోస్తుండగా కొమ్మ విరిగి కిందపడి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే అనంతపురంలోని సర్వజనాస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్సకు స్పందించక ఆయన మృతి చెందాడు.

రాయలసీమ కర్తవ్య దీక్షలు స్వార్థపూరితం

- అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షుడు రమణ

అనంతపురం కల్చరల్: రాష్ట్ర విభజన జరిగిన సమయంలో సీమకు అనుకూలంగా పల్లెత్తుమాట అనని వారు రాయలసీమ కర్తవ్య దీక్షల పేరుతో మరోసారి సీమ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షుడు కేవీ రమణ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. స్టీరింగ్ కమిటీ పేరుతో ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడానికి సాగుతున్న దీక్షలు స్వార్థపూరితమైనవని పేర్కొన్నారు. సీమ జిల్లాలకు అన్యాయం చేయడమే కాక ఈ ప్రాంతాలను తెలంగాణాలో కలపాలని చూసిన జేసీ దివాకరరెడ్డి, తులసీరెడ్డి, బైరెడ్డి రాజశేఖరరెడ్డి కేవలం తమ ఉనికిని చాటుకునేందుకే ఈ తరహా దీక్షలు చేపట్టారని విమర్శించారు. రాయలసీమకు జీవనాడిలా ఉన్న హంద్రీనీవా మొదటి దశ పనులు పూర్తి చేసి నీళ్లను సీమకు తేవడానికి అప్పటి మంత్రి రఘువీరారెడ్డి, ఎంపీ అనంత వెంకట్రామిరెడ్డి పాదయాత్రకు పూనుకుంటే అడ్డుకున్న వారే ఇప్పుడు సీమ పేరుతో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. నకిలీ ఉద్యమాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
Company NIPPY Delivery Service
Hiring for TEAM LEADER
40K + DA 400 + Incentive
SALES EXECUTIVE
15K + DA 300 + Incentive
SALES REPRESENTATIVE
10K + DA 120 + Incentive
Qual : 10th to Degree, Age : No bar
Exp : 6 Months to above.
Business DM Contact
Cell: 7569976657
7416605083, 6304652842

Estd : 1990
JNANA BHARATHI SCHOOL
KALYANDURGAM - 515 761.
WANTED TEACHERS
Wanted teachers to teach Primary Classes and High School Classes.
1. Primary : EVS, Maths, English — Rs. 10,000 - 12,000
2. High School : Social Studies, Biology, P.S. — Rs. 15,000 - 20,000
3. Warden Cum Tutor : Stay in Hostel - Rs. 10,000
(Salary negotiable for deserved candidates)
Date of Interview & Demo : 20-05-2023
Venue : Little Roses School, Time : 11-00 AM
M. Ramesh Babu, Correspondent, Cell : 9440215655

'కలికిరి' అక్రమాలపై లోకాయుక్త విచారణ

అనంతపురం: జేఎన్‌టీయూ–అనంతపురం పరిధిలోని కలికిరి ఇంజినీరింగ్ కళాశాల భవన నిర్మాణాలకు సంబంధించి వెలుగులోకి వచ్చిన అక్రమాలపై లోకాయుక్త విచారణ చేపట్టింది. టెండర్లు, కొటేషన్లు లేకుండా అయిన వారికి పనులు అప్పగించి పెద్ద ఎత్తున నిధులు పక్కదారి పట్టించినట్లు అందిన ఫిర్యాదుల మేరకు లోకాయుక్త న్యాయమూర్తి స్పందించారు. సమగ్ర విచారణ చేపట్టి నివేదిక అందజేయాలని ఉన్నత విద్యామండలికి ఆదేశాలు జారీ చేసింది. దీంతో మండలి ఉత్తర్వులు అందుకున్న జేఎన్‌టీయూ (ఏ) అధికారులు.. కలికిరి ఇంజినీరింగ్ కళాశాలలో చేపట్టిన పనులు, నిధుల కేటాయింపులు తదితర అంశాలపై నివేదిక సిద్ధం చేసే పనిలో పడ్డారు. కళాశాల భవన నిర్మాణాలకు రూ.295.15 కోట్లు కేటాయించగా... ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా చెల్లించేలా ఉత్తర్వులు జారీ చేశారు. భవన నిర్మాణ బాధ్యతలు ఒక ఏజెన్సీకి అప్పగించాలని నిర్ణయించారు. ఈ ఏజెన్సీ నుంచి మరో కాంట్రాక్టు సంస్థకు పనులు అప్పగించారు. పనుల పర్యవేక్షణకు నోడల్ కమిటీని నియామకం చేశారు. అయితే నోడల్ కమిటీ పరిధి దాటి వ్యవహరించింది. కాంట్రాక్టు సంస్థకు ఇష్టారంగా బిల్లులు చెల్లించేలా సిఫార్సులు చేసింది. ఒప్పందం మేరకు రూ.295.15 కోట్లు మాత్రమే చెల్లించాల్సి ఉండగా, ఏకంగా రూ.375.46 కోట్లు చెల్లించేశారు. పాలక మండలి ఆమోదం లేకుండానే రూ.80.31 కోట్లు అదనంగా చెల్లించడం వివాదాస్పదమైంది. కలికిరి ఇంజినీరింగ్ కళాశాల భవన నిర్మాణాల్లో అక్రమాలను తేల్చడానికి విజిలెన్స్ అధికారులు 2020, జనవరి 24న నోటీసులు జారీ చేశారు. అయితే గడువు ముగిసేలోపే వివరాలేవీ అవసరం లేదని విజిలెన్స్ అధికారులు మౌఖికంగా వర్సిటీ అధికారులకు తెలిపారు. దీంతో దర్యాప్తు మధ్యలోనే ఆగిపోయింది. దీనిపై అక్రమాలపై తక్షణమే విచారణ చేపట్టాలంటూ లోకాయుక్తలో విద్యార్థి జయపాల్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో కదలిక మళ్లీ మొదలైంది.

పట్టాలపై యువకుడి మృతదేహం

గార్లదిన్నె/అనంతపురం సిటీ: మండలంలోని కల్లూరు రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలపై గురువారం ఉదయం ఓ గుర్తు తెలియని యువకుడి మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. కల్లూరు సమీపంలో కిలోమీటర్ 238/10 వద్ద పట్టాల మధ్య పడి ఉన్న యువకుడి మృతదేహాన్ని గ్యాంగ్ మెన్ గుర్తించి, సమాచారం అందించడంతో రైల్వే ఎస్‌ఐ విజయ్‌కుమార్ అక్కడకు చేరుకుని పరిశీలించారు. నల్లప్యాంట్, చేతికి కడియం, సూపర్‌మ్యాన్ బ్యాండేజ్ ధరించిన దాదాపు 30 ఏళ్ల లోపు ఉన్న యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుని ఉంటాడని ప్రాథమికంగా నిర్ధారించారు. ఆచూకీ తెలిసిన వారు అనంతపురం రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు.

విద్యార్థుల ఉత్తీర్ణతే లక్ష్యం

- ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించిన విద్యాశాఖ
- రోజూ ఉదయం రెండు సెషన్లుగా తరగతులు

రాప్తాడు రూరల్: జిల్లాలో ఫెయిల్ అయిన ప్రభుత్వ పాఠశాలల్లోని పదో తరగతి విద్యార్థులను ఎలాగైనా సప్లిమెంటరీ పరీక్షల్లో గట్టెక్కించడమే లక్ష్యంగా విద్యాశాఖ అడుగులు వేస్తోంది. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 8,875 మంది విద్యార్థులు ఫెయిల్ కాగా, యాజమాన్యాల పరంగా పరిశీలిస్తే...జెడ్పీ స్కూళ్లల్లో 5,783 మంది, ప్రభుత్వ స్కూళ్లల్లో 914, మునిసిపల్ స్కూళ్లల్లో 997, కేజీబీవీల్లో 481, మోడల్ స్కూళ్లల్లో 288, రెసిడెన్షియల్ స్కూళ్లల్లో 267, ఎయిడెడ్ స్కూళ్లల్లో 145 మంది ఉన్నారు.

కార్యాచరణ సిద్ధం

ప్రధానోపాధ్యాయులతో పాటు సబ్జెక్టు టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ ఉత్తీర్ణతే లక్ష్యంగా ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించనున్నారు. గురువారం (నేటి) నుంచే ఈ ప్రణాళికను అమలు కానుంది. ఇందుకు సంబంధించి షెడ్యూల్‌ను రూపొందించారు. ఫెయిల్ అయిన విద్యార్థులందరినీ ఉపాధ్యాయులందరూ సమానంగా దత్తత తీసుకుంటారు. వారి అనుత్తీర్ణతకు కారణాలను విశ్లేషించి, సామర్థ్యాలను అంచనా వేస్తూ సబ్జెక్టుల వారీగా సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధం చేయనున్నారు. ప్రత్యేక శిక్షణ తరగతులు రోజూ రెండు సెషన్లుగా నిర్వహించనున్నారు. మొదటి సెషన్ ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, రెండో సెషన్ 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటుంది.

తరగతుల నిర్వహణ ఇలా..

వారం	సెషన్ 1	సెషన్ 2
సోమ	గణితం	ఇంగ్లిష్
మంగళ	ఫిజికల్ సైన్స్	హిందీ
బుధ	బయాలజీ	తెలుగు
గురు	గణితం	సోషల్
శుక్ర	ఫిజికల్ సైన్స్	తెలుగు
శని	బయాలజీ	హిందీ

సమర్థవంతంగా అమలు చేయాలి



పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులందరూ సప్లిమెంటరీలో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశాం. ఫెయిల్ అయిన ప్రతి ఒక్కరూ రోజూ తరగతులకు తప్పనిసరిగా హాజరు కావాలి. వందశాతం ఫలితాలు సాధించేలా అందరూ సమన్వయంతో పని చేయాలి.

– సాయిరామ్, డీఈఓ

కారును ఢీకొన్న కంటైనర్



తీవ్రంగా గాయపడిన వెంకటేష్, వెంకటరెడ్డి

గుత్తి రూరల్: కారును కంటైనర్ ఢీకొన్న ఘటనలో ఆరుగురు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు... ఒంగోలు నివాసి వసంత్, హైదరాబాద్‌కు చెందిన సురేష్, ప్రదీప్, నార్సింగ్‌కు నివాసి వెంకటేష్, మియాపూర్‌కు చెందిన వెంకటరెడ్డి, రోహిత్... అనంతపురంలో జరిగిన ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. గురువారం ఉదయం వీరంతా కారులతో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గుత్తి మండలం వన్నేదొడ్డి సమీపంలోకి చేరుకోగానే 44వ జాతీయ రహదారిపై వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన కంటైనర్ ఢీకొంది. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురూ తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా గుత్తి ప్రభుత్వాస్పత్రికి చేర్చారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వెంకటేష్, వెంకటరెడ్డి, వసంత్‌ను అనంతపురానికి తరలించారు. ఘటనపై గుత్తి పోలీసులు కేసు నమోదు చేశారు.

పిడుగు పాటుకు ఆవు మృతి



గుమ్మఘట్ట: మండలంలోని తాళ్లకెరలో గురువారం సాయంత్రం పిడుగు పాటుకు ఓ ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన రైతు నిక్కురు ఓబయ్య తన ఆవును తోటలో చెట్టుకు కట్టేసి వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం మొదలైంది. దీంతో సమీపంలోని గుడిసెలో తలదాచుకున్నాడు. ఆ సమయంలో ఆవును కట్టేసిన చెట్టుకు సమీపంలో పిడుగు రాలడంతో ఆ శబ్దానికి రూ.50 వేలు విలువ చేసే పాడి ఆవు మృతిచెందింది. వర్షం తగ్గిన తర్వాత అక్కడకు చేరుకున్న రైతు కుటుంబం... మృతి చెందిన ఆవును చూసి బోరున విలపించారు.

భార్యపై కత్తితో దాడి

ఓడీ చెరువు: అనుమానం పెనుభూతమై భార్యను కత్తితో పొడిచి ఉడాయిస్తున్న భర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాలు.. ఓడీ చెరువు మండలం కొండకమర్ల గ్రామానికి చెందిన అహమ్మద్, బీబీజాన్ దంపతులు. టైలరింగ్‌తో జీవనం సాగించేవాడు. ఇటీవల పక్షవాతం సోకడంతో అహమ్మద్ పని చేయలేక ఇంటి పట్టునే ఉంటూ వచ్చాడు. దీంతో కుటుంబపోషణ భారమై బీబీజాన్ పలు ఇళ్లలో పాచి పనులకు వెళ్లసాగింది. కొంత కాలంగా భార్య ప్రవర్తనపై అనుమానాలు పెంచుకున్న అహమ్మద్ తరచూ ఆమెతో గొడవపడి వేధించేవాడు. గురువారం ఉదయం తీవ్ర స్థాయిలో ఆమెతో ఘర్షణ పడిన అహమ్మద్ చేతికి చిక్కిన కత్తి తీసుకుని విచక్షణారహితంగా దాడి చేసి, పారిపోతుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. గాయపడ్డ మహిళను సమీప బంధువులు వెంటనే కదిరి ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురానికి తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

'గడప గడపకూ మన ప్రభుత్వం' నిధులు విడుదల

అనంతపురం సిటీ: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధుల దృష్టికి స్థానికులు తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన పనులకు సంబంధించి నిధులను జగన్ సర్కార్ విడుదల చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ భాగ్యరాజ్ గురువారం తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో గుర్తించిన 106 పనులకు రూ.408.15 లక్షల అంచనా వ్యయం కాగా, ఇప్పటి వరకు 69 పనులు పూర్తి అయ్యాయని, ఇందుకు సంబంధించి రూ.263.92 లక్షల బిల్లులు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో ప్రధానంగా అనంతపురం నియోజకవర్గంలో రూ.202.30 లక్షలతో 49 పనులు చేపట్టగా, రూ.176.23 లక్షలతో 45 పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. గుంతకల్లు నియోజకవర్గంలో 11 పనులకు రూ.18.20 లక్షల బిల్లులు అప్‌లోడ్ చేయగా, పూర్తయిన ఐదు పనులకు రూ.12.52 లక్షలు, రాప్తాడు నియోజకవర్గంలో చేపట్టిన రెండు పనులు పూర్తి కాగా రూ.2.87 లక్షలు, రాయదుర్గం నియోజకవర్గంలో పూర్తయిన ఐదు పనులకు రూ.25.14 లక్షలు, శింగనమలలో పూర్తయిన తొమ్మిది పనులకు సంబంధించి రూ.38.72 లక్షలు, తాడిపత్రిలో పూర్తయిన 3 పనులకు సంబంధించి రూ.8.74 లక్షల బిల్లులు మంజూరు చేసినట్లు వివరించారు.

సిబ్బందిపై ఎస్పీ ఆగ్రహం

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు బందోబస్తు విధులకు కేటాయించిన సిబ్బంది... విధులకు హాజరై రోల్ కాల్‌కు గైర్హాజరైన సిబ్బందిపై ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొత్తం 250 మందిని ఉత్సవాల బందోబస్తుకు కేటాయిస్తే 29 మంది ఉత్సవాలు ముగియగానే రోల్‌కాల్‌కు వెళ్లకుండా ఎక్కడివారక్కడి నుంచి సొంత స్థానాలకు వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న ఎస్పీ చర్యలకు సిద్ధమవుతుండగా.. అదనపు ఎస్పీ నాగేంద్రుడు, యూనియన్ నేతలు చొరవ తీసుకుని సర్దిచెప్పడంతో ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. దీనిపై అదనపు ఎస్పీని వివరణ కోరగా... కేవలం కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగానే తప్పిదం చోటు చేసుకుందన్నారు.

నడిచే చలివేంద్రం!



ఆటోకు వాటర్ క్యాన్ ఏర్పాటు చేసిన ఫక్కృద్దీన్



ఆటోను ఆపి దాహం తీర్చుకుంటున్న విద్యార్థి

గుంతకల్లు: సాధారణంగా చలివేంద్రం అంటే ఓ చోట స్థిరంగా ఉంటుంది. దీని నిర్వహణకు బస్తాల కొద్దీ ఇసుక, చలువ పందిళ్లు, మట్టి కుండల ఏర్పాటు ఒక ఎత్తైతే... నీటి సేకరణ మరో ఎత్తు. అయితే.. గుంతకల్లులో ఆటో డ్రైవర్ ఫక్కృద్దీన్ వినూత్నంగా ఆలోచించి.. ఈ వేసవిలో నడిచే చలివేంద్రాన్ని ఏర్పాటు చేశాడు. తక్కువ ఖర్చుతో ప్రజలకు ప్యూరిఫైడ్ నీటిని అందజేస్తున్నాడు. ఇందు కోసం తాను నడుపుతున్న ఆటోకు 25 లీటర్ల సామర్థ్యమున్న ఓ వాటర్ ట్యాంక్‌ను అమర్చి, దానికి గోనె సంచి పట్టా చుట్టి నీళ్లతో తడుపుతుంటాడు. దీని వల్ల ట్యాంక్‌లోని నీరు చల్లగా ఉంటోంది. రోజుకు ఐదు క్యాన్ల నీరు ఖర్చవుతోంది. ఈ లెక్కన నీటి కొనుగోలుకు తన సంపాదనలో రోజూ రూ.100 చొప్పున ఖర్చు పెడుతున్నాడు. ఆటోలో ప్రయాణిస్తున్న వారితో పాటు దారిన పోతున్న వారు సైతం వాహనాన్ని ఆపి దాహం తీర్చుకుంటున్నారు. ఈ దృశ్యాన్ని చూసిన పలువురు శభాష్ ఫక్కృద్దీన్ అంటూ అభినందిస్తున్నారు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

హిందూపురం: స్థానిక అహమ్మద్‌నగర్ నివాసి బాబాఫక్కృద్దీన్ (28) గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. కార్పెంటర్‌గా పనిచేస్తున్న ఫక్కృద్దీన్ కొంత కాలంగా గుడిబండ ప్రాంతానికి చెందిన శైలజ అనే మహిళతో సహజీవనం చేస్తున్నాడు. హిందూపురంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న శైలజకు ఆరేళ్ల వయసున్న కుమార్తె ఉంది. ఎంతో ఆరోగ్యంగా ఉండే ఫక్కృద్దీన్ గురువారం ఉదయం మృతి చెందాడు. కుమార్తెతో సహ శైలజ అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. దీంతో ఫక్కృద్దీన్ మృతిపై సోదరుడు ఖలందర్ అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సహజీవనం నేపథ్యంలో ఇద్దరూ తరచూ గొడవ పడేవారని, దీంతో ఫక్కృద్దీన్‌ను వదిలించుకునేందుకు విషపూరిత ఇంజెక్షన్ ఇచ్చి శైలజనే హత్య చేసినట్లుగా అనుమానాలు వ్యక్తం చేశాడు. ఈ మేరకు అనుమానాస్పద మృతి కింద హిందూపురం వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

DMLT-ADMISSIONS

■ గవర్నమెంట్ కాలేజెస్‌లో DMLT–2సం॥ కోర్సుకి అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఫ్రీడ్యుకేషన్ + హాస్టల్. Q : ఇంటర్ - ఎనీ గ్రూప్. సంప్ర : జి. మురళీ, 9030661651, ATP. [A-745499]

ADMISSIONS

■ R.R. క్రిస్టియన్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, కర్నూలు నందు B.Sc(N), PB BSC (N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి కర్నూలు. (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ కొరకు మేనేజ్‌మెంట్ కోట సీట్లు కొరకు సంప్ర: 94402 89937. [L-799428]

WANTED

■ WANTED TEACHERS: Pre-Primary, Primary and Higher Teachers. Free food, Accommodation and Good Salary. Contact: 7735644121. [A-2479]

■ అనంతపురము నందు ప్రముఖ గార్మెంట్స్ & చెప్పుల షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ & సేల్స్ బాయ్స్ కావలెను. సంప్ర: 9959247543. [A-278]

■ డిగ్రీ 2nd, 3rd ఇయర్ & P.G. చదువుతున్న & పూర్తి అయిన విద్యార్థులకు ఈ 3 నెలల్లో మీ గ్రామంలో & చుట్టు ప్రక్కల గ్రామాలలో ఆదాయం సంపాదించుకొనే అవకాశం. సెల్ : 6281158454. [A-745491]

■ డైలీ పేమెంట్స్ : కాలేజ్ గేట్ వద్ద నిలబడి (రోజుకు 3 గం॥ వర్క్) డేటా కలెక్షన్ కొరకు బాయ్స్ / గర్ల్స్ కావలెను. డైలీ అమౌంట్. సంప్ర : జి. మురళీ, 9030661651, ATP. [A-745492]

■ Wanted Bank Field Verification Executives Ananthapur Town, Penugonda Town. Further Details Contact 72888 03402, 77939 10928. [NA-5586]

■ Wanted Female Telecallers. Further Details Contact : 90328 05776, 88859 29189. [NA-11436]

■ Sales Executives for Ananthapur, at Aditt & Mintt Industries Private Ltd. Near Gudur, Kota (Mandal, Tirupathi District. Contact 98482 67839 [NA-3876]

■ Wanted Female candidates to work in MEDICAL STORE at Anantapur. Qual : B.Sc. / B.Pharm. Contact : 8328487138, ATP. [A-745498]

■ M.D. టైల్స్, బళ్ళారి రోడ్, అనంతపురం నందు పనిచేయుటకు అమ్మాయిలు కావలెను. Q : 10th, ఇంటర్, డిగ్రీ, అర్హత, అనుభవంను బట్టి జీతం ఇవ్వబడును. సెల్ : 8977655663. [A-745495]

■ JOBS : MNC కంపెనీ ప్రాజెక్ట్‌ను మొబైల్ / కంప్యూటర్‌లో వర్క్ ఫ్రమ్ హోమ్‌లో చేయడానికి బాయ్స్ / గర్ల్స్ కావలెను. సంప్ర: జి. మురళి, 9030661651, అనంతపురము. [A-745479]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786243]

■ అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి కొత్తరికార్డ్స్ వ్రాసినందుకు వారంవారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ చేయండి. 77308 99503 [G-572]

■ స్టార్ హోంకేర్ HYDలో వృద్ధులకు, పేషెంట్లకు సేవచేయుటకు బెడ్‌కేర్, ఇంటి / వంట పనికి స్త్రీ/పు, లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం : 16,000/-, రూం +భోజనం ఫ్రీ. ఫోన్: 86398 28228, 99899 99881 [V-794516]

■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 9063132743 [G-786304]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 16K-18K విజయవాడ. ఫోన్:9640528899, 9640648899 [HA-157]

■ బ్యాంక్స్‌లో పర్మినెంట్‌గా (Office work) ఖాళీలు : 210 Q: 10th-డిగ్రీ, కం॥ఆపరేటర్స్, క్లర్క్స్, అటెండర్స్, ఆఫీస్ అసిస్టెంట్స్, క్యాషియర్స్, PO's జీ॥ 24000/- Ph:7816010774 [H-781424]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 38520, 90596 38520. [M-1190691]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ATP మెయిన్ సర్కిల్స్ నందు 12 గం॥ డ్యూటీ, జీతం : 12 వేలు + EPF, ESI & రుద్రంపేట బైపాస్ నందు, జీతం : 10 వేలు, అర్జెంటుగా సంప్ర : 9848524061. [A-745493]

■ బిజినెస్ పార్టనర్స్ కావలెను. ప్రముఖ లిమిటెడ్ కంపెనీ నందు పనిచేయుటకు స్త్రీ/పు. అర్హత : ఇంటర్, డిగ్రీ, ఆపైన, వయస్సు : 25 నుండి 65 సం॥, జీతం : 24 వేలు ఆపైన. సంప్ర : 9866784866, 6300746301. [A-745494]

■ బేబి అండ్ మదర్ ఫుడ్ ప్రాజెక్ట్ నందు పని చేయుటకు శ్రీసత్యసాయి జిల్లాలో మండల / గ్రామ పంచాయతీలలో కో-ఆర్డినేటర్స్ కావలెను. Age: 20y - 35y. Slry: 30k - 40k (మండలం) 15k - 20k(గ్రామం). 99988 22172, 88862 33256. [N-785320]

■ M.G. BROTHERS గ్రూపు కంపెనీలో KIA డీలర్‌షిప్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లుగా & టీమ్ లీడర్స్‌గా అనంతపురము మరియు కర్నూలు జిల్లాలలో పనిచేయుటకు కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. డిప్లొమో/డిగ్రీ డిస్‌కంటిన్యూ చేసిన వారికి కూడా అవకాశం కలదు. సంప్ర: 8333929186. [A-750]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

APSRTC
టెండరు ప్రకటన
... https://www.apsrtc.ap.gov.in లో tenders ... APSRTC ...
No. 02437(01)2023-DPTO(A), తేది:11-05-2023

క్లుప్తంగా

రైతులకు పశుపోషణ రుణాలు



రైతులకు రుణాలు అందిస్తున్న తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి

ఆత్మకూరు: మండల కేంద్రంలోని పి.యాలేరు సహకార సంఘం కార్యాలయంలో గురువారం రైతులకు పశుపోషణ రుణాలను అధ్యక్షుడు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి చేతుల మీదుగా గురువారం అందించారు. ఆయన మాట్లాడుతూ రైతులకు పశుపోషణకు సంభందించి రూ. 50 లక్షల రుణాలను రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం రైతులు పాడిపోషణపై ఆసక్తి ఎక్కువగా చూపుతున్నారని, దీంతో బ్యాంక్ కూడా రైతులకు రుణాల ద్వారా ప్రోత్సాహం కలిగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ స్టీఫెన్ కుమార్, డైరెక్టర్లు నారపరెడ్డి, మల్లన్న, మాజీ డైరెక్టర్లు అక్కులన్న, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గొన్నారు.

15 నుంచి వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రారంభం

ఆత్మకూరు: ఈనెల 15 నుంచి రైతు భరోసా కేంద్రాల్లో విత్తన రిజిస్ట్రేషన్‌లు చేసుకోవచ్చని ఏఓ వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. సబ్సిడీ వేరుశనగ కాయలు గురువారం మండలానికి వచ్చాయి. దీంతో ఎంపీపీ హేమలత, వైస్ ఎంపీపీ నీలిమ, వ్యవసాయ సిబ్బంది కలసి వేరుశనగ విత్తన కాయలను పరిశీలించారు. రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో ప్యాకెట్ ధర రూ.1,674 ఉందన్నారు. ఒక పాసుపుస్తకానికి మూడు ప్యాకెట్లు ఇస్తామని, కావాల్సిన రైతులు మూడు ప్యాకెట్లకు రూ.5,022 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సుజిత, వీఎస్ఏ భాగ్యలక్ష్మి, అర్టికల్చర్ అధికారి చందన, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు.

మహిళల్లో చైతన్యం రావాలి



నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

రాప్తాడు: మహిళల్లో చైతన్యం వస్తేనే సమాజంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తారని ఎస్ఐ పీవై ఆంజనేయులు పేర్కొన్నారు. గురువారం రాప్తాడులోని స్థానిక ఆర్డీటీ కార్యాలయంలో ఒంటరి మహిళలతో సమావేశం నిర్వహించి, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ పేదలకు సాయం చేయాలనే తపనతోనే ఫాదర్ ఫెర్రర్ ఆర్డీటీని స్థాపించారన్నారు. ఒంటరి మహిళలకు ఉచితంగా వారికి కావాల్సిన నిత్యాసరవ వస్తువులు ఆర్డీటీ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏటీఎల్ మల్లికార్జున, ఉమెన్ ఎస్టీఎల్ అనిత, సీఓ సరోజమ్మ, మహిళ పోలీసులు సాజియా, రాజేశ్వరి పాల్గొన్నారు.

మార్కెట్‌లోకి మహీంద్రా కొత్త వాహనం



మార్కెట్‌లోకి విడుదల చేస్తున్న మహీంద్ర న్యూ బొలెరో వాహనం

అనంతపురం సెంట్రల్: మహీంద్ర కంపెనీ బొలెరో సిరీస్‌లో న్యూ బొలెరో మాక్స్ పిక్ అప్ హెచ్‌డీ వాహనాన్ని మార్కెట్లోకి విడుదల చేసింది. గురువారం ఎంజీబీ మొబైల్స్ సీఈఓ ఆదిత్య మాచాని చేతుల మీదుగా ఈ వాహనాన్ని ప్రారంభించారు. ఈ వాహనం 2.0 పేలోడ్‌తో వస్తున్నదని, మిగిలిన అన్నింటికంటే భిన్నంగా ఐ మ్యాక్స్ టెక్నాలజీ ఉందని వివరించారు. దీంతో లైవ్ ట్రాకింగ్ చేయొచ్చని, 20 వేల కిలోమీటర్ల వరకూ సర్వీసింగ్ ప్రత్యేకతలు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీఎం (సేల్స్) వంశీకృష్ణ, మేనేజర్ శివయ్య, డిజిటల్ ఎంగేజ్‌మెంట్ మేనేజర్ ఖాజా మొయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్ అమలు చేయండి

అనంతపురం క్రైం: పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని, ఉద్యోగులకు ట్రావెలింగ్ అలవెన్స్‌లు ఇవ్వాలని 104 ఉద్యోగులసంఘం నాయకులు డీఎంహెచ్ఓ వీరబ్బాయిని కోరారు. శుక్రవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో డీఎంహెచ్ఓకు వినతిపత్రం సమర్పించారు. నాయకులు సుబ్రమణ్యం, కిశోర్‌బాబు, శ్రీపతి, మహబూబ్‌పీరా, గౌస్ బాషా పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో రుణం తీర్చుకుంటాం

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం క్రైం: ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ఎన్నటికీ మర్చిపోలేమని, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించి, ప్రజల రుణం తీర్చుకుంటామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం 6వ డివిజన్‌లోని వేణుగోపాల్‌నగర్‌లో ఎమ్మెల్యే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ఏడాది పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు.

అనంతరం స్థానిక కార్పొరేటర్ సుజాత, సచివాలయ కన్వీనర్లు రమాదేవి, సుబ్బారెడ్డిలతో కలసి ఆయన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రభుత్వం చేసిన మేలును తెలియజేశారు. చేనేతలకు ప్రభుత్వం మంచి సహాయం చేస్తోందని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న మేలును మర్చిపోలేమని పార్వతమ్మ తెలియజేసింది. అమ్మఒడి పథకం ద్వారా వచ్చిన డబ్బుతో తమ పిల్లల భవిష్యత్తుకు వినియోగిస్తున్నట్లు రాజేశ్వరి అనే మహిళ పేర్కొన్నారు. తన భార్య శ్రావణికి వికలాంగుల సర్టిఫికెట్ మంజూరు చేయించాలని బద్రీనాథ్ అనే వ్యక్తి ఎమ్మెల్యేను కోరారు. ఏళ్ల తరబడి మగ్గం మీదే ఆధారపడి జీవిస్తున్నాం..కోవిడ్ సమయంలో ఏ పని చేసే పరిస్థితి లేదు. అలాంటి సమయంలో ప్రభుత్వం నేతన్న నేస్తం పథకం ద్వారా రూ.24 వేలు, చేయూత రూ.18,750, తన భర్తకి ప్రతి నెలా పింఛన్ అందించడంతో గట్టెక్కామని, పార్వతమ్మ అనే మహిళ ఎమ్మెల్యే అనంతతో ఆనందంగా చెప్పింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరంలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే డివిజన్‌లో రూ.75 లక్షల వరకు అభివృద్ధి పనులు జరిగాయన్నారు. నూతనంగా ఎస్వీ థియేటర్, త్రివేణీ థియేటర్ ముందు సీసీ రోడ్లు, గుత్తి రోడ్డు నుంచి త్రివేణీ టాకీస్ క్రాస్ కు వెళ్లే మార్గం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు.

ఆవులు, కుక్కల బెడద ఉంది..

వేణుగోపాల్‌నగర్‌లో ఆవులు, కుక్కల బెడద అధికంగా ఉందని, కోవిడ్ సమయలలో నారాయణమ్మ అనే వృద్ధురాలికి ఆవు పొడిచిందని, చివరకు ఆమె మృతి చెందిందని లక్ష్మీదేవి, రుక్మిణమ్మ, సరస్వతిలు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసింది. పిల్లలపై ఎప్పుడు దాడి చేస్తాయోనన్న భయంతో ఉన్నామని తెలిపింది. చెత్తను సకాలంలో తీసుకెళ్లాలని చెబితే పారిశుద్ధ్య కార్మికులు నోరుపారేసుకుంటున్నారని, ఎవరికైనా ఫిర్యాదు చేసుకో అని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని రేవతి అనే మహిళ ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేసింది. మొక్కలు నాటించేలా చర్యలు తీసుకోవాలని శేఖర్ అనే స్థానికుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల, పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్, డైరెక్టర్లు గౌస్‌బేగ్, రాజు నాయక్, గోయిందు, జేసీఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, ఎంఎల్ఓ డాక్టర్ దామోదర్ రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, నాయకులు అనిల్‌కుమార్ గౌడ్, బీసీ శేఖర్, యోగి, జావెద్, కార్పొరేటర్లు సైపుల్లాబేగ్, శ్రీనివాసులు, జయలలిత, రాజేశ్వరి పాల్గొన్నారు.

ధర్మశాలలో యుద్ధవీరులకు నివాళి



ధర్మశాలలోని యుద్ధవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ తలారి రంగయ్య

అనంతపురం క్రైం: హిమాచల్‌ప్రదేశ్‌లోని ధర్మశాలలో యుద్ధ వీరుల స్మారక స్థూపం వద్ద అమరవీరులకు అనంతపురం ఎంపీ తలారి రంగయ్య గురువారం నివాళులర్పించారు. కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో ఉంది. అందులో భాగంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ సభ్యుడిగా ఉన్న ఎంపీ ఆ పర్యటనకు వెళ్లారు.

వేసవి శిక్షణతో విజ్ఞానం



రాప్తాడులో విద్యార్థులతో కథలు చెప్పిస్తున్న గ్రంథాలయాధికారి వీరనారాయణరెడ్డి

రాప్తాడు: విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి వీర నారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించారు. వేసవి సెలవుల్లో గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో 45 రోజుల పాటు సమ్మర్ క్యాంపును నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్స్ ఆదినారాయణ రెడ్డి, మాధవయ్య, టీచర్ మురళీకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిక్షణతో విద్యార్థులకు విజ్ఞానం

అనంతపురం కల్చరల్: స్థానిక కృష్ణకళామందిరంలో కళాసాగర్ డాన్స్ అండ్ ఆర్ట్ స్కూల్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరంలో ఎల్‌కేపీ కార్యదర్శి గాజుల పద్మజ చిన్నారులకు అనేక విషయాలపై మెలకవలు చెప్పారు. నిర్వాహకులు కత్తి విజయ్‌కుమార్ చిత్రలేఖనం, కరాటే, క్రాఫ్టు, డాన్సులు తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వడంపై ఆయన్ను అభినందించారు. చిన్నారులు సృజనతో గీచిన బుద్ధుడి చిత్రపటాన్ని బహుమతిగా అందించారు.

ప్రభుత్వ పథకాలపై నిర్లక్ష్యం చేయొద్దు



మాట్లాడుతున్న యాలేరు సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి

ఆత్మకూరు: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని ఎంపీపీ సుబ్బర హేమలత అధికారులను కోరారు. గురువారం ఎంపీపీ అధ్యక్షతన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఇటుకలు, సిమెంట్, ఐరన్‌తోపాటు నిర్మాణ మెటీరియల్ అందిస్తున్నామని అన్నారు. వలంటీర్లు చొరవ తీసుకొని నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చేయాలని సచివాలయ సిబ్బందికి తెలిపారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విత్తనాలను అందివ్వాలని వ్యవసాయ సిబ్బందిని కోరారు. అనంతరం పి.యాలేరు సొసైటీ అధ్యక్షుడు తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి అధికారులకు పలు సమస్యలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ్ , నీలిమ, ఎంపీడీఓ విజయ్‌ప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు , అధికారులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా నిలుస్తున్నాం

- జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



బోరుబావి తవ్వకాన్ని ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

కనగానపల్లి: ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తూ అన్నదాతలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తెలిపారు.గురువారం మండల కేంద్రం కనగానపల్లిలో ఆమె తోపుదుర్తి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద రైతులకు వేస్తున్న ఉచిత బోర్ల కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నేత తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. జెడ్పీచైర్‌పర్సన్ మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో రైతులు జలకళ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఎమ్మెల్యే సొంత నిధులతో పేద రైతులందరికీ ఉచితంగా బోర్లు వేయిస్తున్నారన్నారు. దీన్ని రైతులంతా సద్వినియోగం చేసుకొని వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు.

ప్రతి కార్యకర్తకూ తోడుగా నిలుస్తాం..

వైఎస్సార్‌సీపీ కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకూ తోడుగా నిలుస్తామని పార్టీ నేత తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఉచిత బోర్ల ప్రారంభ కార్యక్రమం అనంతరం ఆయన కనగానపల్లిలో పార్టీ కార్యకర్తలతో మాట్లాడారు. గతంలో ఈ ప్రాంతంలో ఉన్న దోపిడీదార్ల పాలన నుంచి ప్రజలకు విముక్తి కలిగించేందుకు తమతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేశారన్నారు. వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కనగానపల్లి, రామగిరి మండలాల్లో తాము అధికారంలో లేనప్పటి నుంచి రైతులకు ఉచితంగా బోర్లు, గొర్రెలు, పాడి ఆవులు ఇచ్చి, అండగా నిలిచామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే కాగానే 10 నెలల్లోపు పేరూరు డ్యాంను నీటితో నింపామన్నారు. నియోజక వర్గంలోని అన్ని చెరువులు నింపటంతో పాటు అవసరమైన రైతులకు ఉచితంగా బోర్లు వేయిస్తున్నామన్నారు. ఇక నియోజక వర్గంలో 25 వేల ఇళ్లు మంజూరు చేయించి, జగనన్న కాలనీల్లో తామే సొంతంగా ఇళ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యమ్మ భర్త నాగముని, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, యూత్ కన్వీనర్ అంకే అశోక్, డైరెక్టర్ ప్రభాకర్, పార్టీ నాయకులు లాయర్ నల్లప్ప, గోపాల్, రమేష్‌గౌడ్, మల్లికార్జున, రామలింగారెడ్డి, వన్నూరప్ప, అనిల్, నారాయణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

నేటి నుంచి అఖండ రామభజన

అనంతపురం కల్చరల్: హౌసింగ్ బోర్డు భక్తాంజనేయస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు వైభవంగా హనుమద్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పరుచూరి రమేష్ తెలిపారు. ఈ మేరకు ఆలయంలో జరిగిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈనెల 12న ఉదయం 6 గంటల నుంచి 13న ఉదయం 6 గంటల వరకు అఖండ రామభజన ఉంటుందన్నారు. 13న ఉదయం 108 మంది దంపతులతో సామూహిక హనుమద్ వ్రతాలు, సాయంత్రం 1000 మందితో హనుమాన్ చాలీసా పఠనం జరుగుతాయి. 14న నిలువెత్తు మూలవిరాట్‌కు మహాపంచామృతాభిషేకాలు, మహా సుదర్శన హోమం, పూర్ణాహుతి జరుగుతాయని తెలిపారు.

సాయినాథునికి గంగా పుష్కర జలాల అభిషేకం

అనంతపురం కల్చరల్: గంగా పుష్కర జలాలతో సాయినాథున్ని గురువారం భక్తిశ్రద్ధలతో అభిషేకించారు. గత నెల 22 నుంచి ఈనెల 3 వరకు గంగా పుష్కరాలు జరగగా హరిద్వార్ క్షేత్రంలో స్వయంగా జిల్లాకు చెందిన సాయిట్రస్టు వారు ప్రత్యేకంగా అన్నదానం నిర్వహించి, అక్కడ నుంచి ప్రత్యేక గంగా జలాలను తెచ్చి భక్తులకు వితరణ చేశారు. ఉదయం బాబాకు సాయిట్రస్టు అధ్యక్షుడు విజయ్‌సాయి గంగా జలాల అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు దేవేంద్ర, శ్రీరాములు, సాయిట్రస్టు సభ్యుడు నారాయణ నాయక్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

ఇద్దరికి డాక్టరేట్లు ప్రదానం



ఏ నాగేష్



టి. వాసుదేవ

అనంతపురం: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ విభాగంలో పరిశోధన చేసిన ఏ. నాగేష్‌కు గురువారం డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రొఫెసర్ జీవీ రమణ పర్యవేక్షణలో ' ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ ద్వారా షెడ్యూల్ తెగ విద్యార్థుల సాధికారిత' అనే అంశంపై పరిశోధన చేశారు. కనగానపల్లి మండలం కోనాపురానికి చెందిన సవారి నాగమ్మ, సవారి కొండప్ప కుమారుడు నాగేష్‌కు డాక్టరేట్ దక్కడంపై గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

= శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎంబీఏ విభాగంలో పరిశోధన చేసిన టి. వాసుదేవకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రొఫెసర్ బి. మేఘరాజ్ పర్యవేక్షణలో 'ఏ స్టడీ ఆన్ కాంపెటేటివ్ డైనమిక్స్ ' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ అంశంపై పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ ప్రచురించారు.

పూజలందుకున్న బీబీ ఫాతిమా



పుష్పలంకార సేవలో బీబీ ఫాతిమా

అనంతపురం కల్చరల్: ఐదోరోడ్డు బీబీ ఫాతిమా మకానం గురువారం ప్రత్యేక పూజలతో సందడిగా మారింది. ఉదయం ప్రత్యేకంగా తెప్పించిన వివిధ రకాల పుష్పాలతో మకానాన్ని సుందరంగా అలంకరించి, ప్రజల దర్శనానికి ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బీబీ ఫాతిమా మకానాన్ని దర్శించుకొని చక్కెర చదివించి, మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం భారీ ఎత్తున అన్నదాన సంతర్పణ చేశారు.

పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై శ్రద్ధ



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న మేయర్ వసీం, తదితరులు

అనంతపురం క్రైం: పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మేయర్ వసీం తెలిపారు. గురువారం కోర్టు రోడ్డులోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో కిమ్స్-సవీరా ఆస్పత్రి సౌజన్యంతో పారిశుధ్య కార్మికులకు ఏర్పాటు చేసిన గుండె వైద్య శిబిరాన్ని మేయర్ ప్రారంభించారు. పారిశుధ్య కార్మికులకు ప్రాథమిక పరీక్షలతో పాటు ఈసీజీ, 2డీ ఎకో సేవలందించారు. అనంతరం ప్రాథమిక సెంటర్‌లో ఓపీ విభాగాన్ని మేయర్ ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం కోసం పాటుపడుతున్న కార్మికులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయరాదన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు మరింత దగ్గర చేసేందుకు పట్టణ ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి, సాహిత్య, డీఎంహెచ్ఓ డాక్టర్ వీరబ్బాయి, కమిషనర్ రమణారెడ్డి, కార్పొరేటర్లు అనిల్‌కుమార్ రెడ్డి, ఇస్సాక్, ఎంహెచ్ఓ డాక్టర్ గంగాధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి రైతుకూ విత్తన వేరుశనగ

రాప్తాడు: అర్హులైన ప్రతి రైతుకూ విత్తన వేరుశనగ పంపిణీ చేస్తామని ఎంపీపీ బోయ రామాంజనేయులు, యూత్ మండల కన్వీనర్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, మండల కన్వీనర్ జూటూరు శేఖర్ పేర్కొన్నారు. గురువారం రాయితీ విత్తన వేరుశనగ మండలానికి 200 క్వింటాళ్లు రావడంతో రాప్తాడులో 100 క్వింటాళ్లు, బోగినేపల్లి రైతు భరోసా కేంద్రంలో 100 క్వింటాళ్లు ఏఓ శుభకర్ ఆధ్వర్యంలో వేరుశనగ కాయలను పరిశీలించారు. నాణ్యత బాగుండడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఏఓ శుభకర్, రైతు భరోసా అధికారులు పరిశీలించి, కూలీలతో వాటిని దింపించారు. వారు మాట్లాడుతూ ఈనెల 15 నుంచి రైతు భరోసా కేంద్రాల్లో విత్తన రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుందన్నారు. ప్రభుత్వం విత్తన వేరుశనగపై 40 శాతం రాయితీ ప్రకటించిందని, కే-6 రకం రాయితీ పోనూ రైతుల వాటా కింద 30 కిలోల బస్తాకు రూ.1,674, 30 కిలోల 1812 రకం రాయితీ పోనూ బస్తాకు రూ.1,494 ప్రకారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో అగ్రి బోర్డు చైర్మన్ కేశవరెడ్డి, సర్పంచు సాకే తిరుపాల్, వైఎస్సార్‌సీపీ నాయకులు చిరుతల నాగేంద్ర, మారక సుబ్బారెడ్డి, నాగరాజు, నారపరెడ్డి, ఏఓ శుభకర్, వీఏఏ శ్రీనివాసులు, వీహెచ్ఏ సోనియా పాల్గొన్నారు.

నేటి నుంచి దత్తమందిరంలో నాగ ప్రతిష్టలు

అనంతపురం కల్చరల్: నగరంలోని అతి ప్రాచీనమైన శ్రీశారదా శృంగేరి మఠం ఆధ్వర్యంలోని దత్తాత్రేయ స్వామి ఆలయంలో ఈనెల 12 నుంచి 14 వరకు నాగ ప్రతిష్ఠలు జరుగుతాయని ఆలయ కమిటీ ప్రతినిధి అప్పా సుధీర్ తెలిపారు. శుక్రవారం ఉదయం గంగా గణపతి పూజలు, సాయంత్రం దీక్షా హోమం, శనివారం ఉదయం అవాహిత సకల దేవతా హోమాలు, ధాన్యాధివాసం సాయంత్రం మూలమంత్ర హోమాలు ఆదివారం ఉదయం యంత్ర ప్రతిష్ఠలు, విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

అనుమానంతో భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: అనుమానంతో భర్త వేధిస్తున్నాడని బాధితురాలు వన్‌టౌన్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేసింది. వన్‌టౌన్ సీఐ రవిశంకర రెడ్డి తెలిపిన మేరకు.. స్థానిక వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని వేణుగోపాల్‌నగర్‌లో నివాసం ఉంటున్న భవానీని ఏడాది క్రితం మదనపల్లికి చెందిన ఎంబీఏ చేసిన చంద్రశేఖర్‌కు ఇచ్చి పెద్దలు వివాహం జరిపించారు. కట్న కానుకల కింద డబ్బు, బంగారం ఇచ్చి, ఘనంగా వివాహం జరిపించారు. భార్యపై అనుమానం పెంచుకున్న చంద్రశేఖర్.. ఆమెను వేధిస్తూ వస్తున్నాడు. అతని తల్లి, ఆడపడుచు కూడా వంతపాడుతుండడంతో బాధితురాలు కొన్నాళ్ల క్రితం పుట్టింటికి చేరుకుంది. అయినా భర్త వేధింపులు ఆగలేదు. దీంతో చేసేది లేక బాధితురాలు వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కుట్టుమిషన్ శిక్షణ

అనంతపురం: రూడ్‌సెట్ సంస్థలో నిరుద్యోగ గ్రామీణ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణ, జర్దోసి జరీ మగ్గం వర్క్‌లో శిక్షణ కార్యక్రమం ఈ నెల 29 నుంచి ప్రారంభిస్తున్నట్లు రూడ్‌సెట్ సంస్థ డైరెక్టర్ లోకనాథ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణతో పాటు ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పిస్తామన్నారు. 19 నుంచి 35 ఏళ్ల వయస్సు ఉన్న వారు మాత్రమే అర్హులన్నారు. 10వ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయినవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు 08554 - 255925, 9618876060, 9440905479 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

అనంతపురం క్రైం: 6వ డివిజన్‌లోని వేణుగోపాల్‌నగర్‌లో శుక్రవారం ఉదయం 6.30 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

నగరంలో పోలీసుల సోదాలు



తనిఖీలు చేస్తున్న త్రీటౌన్ పోలీసులు

అనంతపురం శ్రీకంఠంసర్కిల్: స్థానిక త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్‌తో పాటు రైల్వే స్టేషన్‌లో త్రీటౌన్ సీఐ కత్తి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం సోదాలు చేశారు. పోకిరీలు, అల్లరి మూకలు ప్రయాణికులకు అసౌకర్యం కలిగించకుండా బస్టాండ్ ఔట్‌పోస్ట్ పోలీసులకు పలు సూచనలు, సలహాలు చేశారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు శ్రీకారం..

త్రీటౌన్ పరిధిలోని పలు ప్రధాన రహదారులపై సీఐ కత్తి శ్రీనివాసులు ట్రాఫిక్ సమస్య పరిశీలించారు. రహదారికి ఇరువైపులా ఉన్న ప్లాట్‌ఫాంలను ఆక్రమించిన వ్యాపారులకు హెచ్చరికలు చేశారు. తోపుడు బండ్లను రోడ్డువైపున ట్రాఫిక్ సమస్య లేకుండా పెట్టుకోవాలని సూచించారు. ఈ విషయంపై డీఐజీ ఆర్ఎన్ అమ్మిరెడ్డి, ఎస్పీ కె. శ్రీనివాసరావులు గట్టి ఆదేశాలు చేశారన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
అనంతపురము డివిజన్
9912220719, 9912220732, 9912220724, 9010223702, 9010567770, 9010588846, 9912220727

సంస్మరణ సభ
తేది 12 మే 2023 ఉదయం 11గంటలకు
వేదిక అలెగ్జాండర్ హోటల్ బ్యాంక్వెట్ హాల్ నందు సప్తగిరి సర్కిల్, అనంతపురం



కీ॥శే॥ యన్.ఎస్. ప్రకాష్ గారు
సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (రిటైర్డ్)
1939 - 2023
క్రమశిక్షణే ఊపిరిగా, కష్టమే ఇష్టంగా నిరాడంబరతే అలంబనగా చెరగని చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ... అందరి హృదయాలలో మంచిపేరు సంపాదించుకున్న మీరు మా నుండి భౌతికంగా దూరమైనా మీ జ్ఞాపకాలు మా మదిలో మెదులుతూనే ఉంటాయి.
కుటుంబ సభ్యులు
అల్లుడు - కుమార్తె
M.B.B.S., M.S (Opthal) M.B.B.S., D.G.O. (Obstetrician & Gynaecologist)
కుమారులు - కోడళ్ళు
డాక్టర్. శామ్యూల్ విల్సన్ - డాక్టర్. భారతి శామ్యూల్

స్పోర్ట్స్



ఫైనల్లో బెర్త్ కోసం బరిలో భారత బాక్సర్లు

ప్రపంచ పురుషుల బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో నేడు ముగ్గురు భారత బాక్సర్లు కీలకపోరుకు సిద్ధమయ్యారు. తెలంగాణకు చెందిన హుసాముద్దీన్ (57 కేజీలు), హరియాణాకు చెందిన దీపక్ భోరియా (51 కేజీలు), నిశాంత్ దేవ్ (71 కేజీలు) సెమీఫైనల్ బౌట్‌లలో పోటీపడనున్నారు. 2022 యూరోపియన్ చాంపియన్ బిలాలా బెనామా (ఫ్రాన్స్)తో దీపక్; సైడెల్ హోర్టా (క్యూబా)తో హుసాముద్దీన్; 2022 ఆసియా చాంపియన్ అస్లాన్‌బెక్ షింబెర్గెనోవ్ (కజకిస్తాన్)తో నిశాంత్ దేవ్ తలపడతారు. సెమీఫైనల్లో గెలిస్తే ఫైనల్ చేరి స్వర్ణ-రజత పతకాల బరిలో ఉంటారు. ఓడితే కాంస్య పతకాన్ని గెల్చుకుంటారు. భారత కాలమానం ప్రకారం నేడు సాయంత్రం గం. 5:30కు దీపక్ బౌట్ ఉంది. ఆ తర్వాత హుసాముద్దీన్, నిశాంత్ దేవ్ బౌట్‌లు జరుగుతాయి. ఫ్యాన్‌కోడ్ యాప్‌లో ఈ బౌట్‌లను ప్రత్యక్షంగా తిలకించవచ్చు. ప్రపంచ చాంపియన్‌షిప్ చరిత్రలో ఇప్పటి వరకు భారత్ నుంచి ఒక్కరే ఫైనల్‌కు అర్హత సాధించారు. 2019లో అమిత్ పంఘాల్ (52 కేజీలు) ఫైనల్లో ఓడిపోయి రజత పతకం గెల్చుకున్నాడు.

సరబ్‌జోత్–దివ్య జోడీకి స్వర్ణం

ప్రపంచకప్ షూటింగ్ టోర్నీ



బకూ (అజర్‌బైజాన్): ప్రపంచకప్ షూటింగ్ టోర్నమెంట్‌లో భారత్‌కు తొలి స్వర్ణ పతకం లభించింది. గురువారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్–దివ్య థడిగోల్ సుబ్బరాజు (భారత్) ద్వయం విజేతగా నిలిచింది. స్వర్ణ–రజత పతక ఫైనల్ పోరులో సరబ్‌జోత్–దివ్య జోడీ 16–14తో జొరానా అరునోవిచ్–దామిర్ మికెచ్ (సెర్బియా) ద్వయంపై విజయం సాధించింది. సరబ్‌జోత్ కెరీర్‌లో ఇది రెండో ప్రపంచకప్ స్వర్ణంకాగా... బెంగళూరుకు చెందిన దివ్యకు ప్రపంచకప్ టోర్నీలలో తొలి పతకం కావడం విశేషం. మొత్తం 55 జోడీలు పాల్గొన్న క్వాలిఫయింగ్‌లో సరబ్‌జోత్–దివ్య ద్వయం 581 పాయింట్లు స్కోరు చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచి స్వర్ణ–రజత పతక మ్యాచ్‌కు అర్హత సాధించింది. భారత్‌కే చెందిన ఇషా సింగ్–వరుణ్ తోమర్ జంట 578 పాయింట్లు స్కోరు చేసి ఆరో ర్యాంక్‌లో నిలిచి పతక మ్యాచ్‌లకు అర్హత పొందడంలో విఫలమైంది. టాప్–4లో నిలిచిన జోడీలు పతక మ్యాచ్‌లకు అర్హత సాధిస్తాయి. ఈ టోర్నీలో భారత్ ఒక స్వర్ణం, ఒక కాంస్యంతో రెండు పతకాలతో రెండో స్థానంలో ఉంది.

'బ్లాక్‌డే' పాటించిన రెజ్లర్లు



న్యూఢిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్‌ఐ) అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన రెజ్లర్ల నిరసన జంతర్ మంతర్ వద్ద కొనసాగుతోంది. నిరసనకు 18వ రోజైన గురువారం రెజ్లర్లు 'బ్లాక్‌డే'గా పాటించారు. బ్రిజ్‌భూషణ్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ వీరంతా నల్ల బ్యాండ్‌లు ధరించి తమ అసంతృప్తిని ప్రదర్శించారు. 'ఈ రోజు మేం బ్లాక్‌డే పాటించాం. దేశం మొత్తం మాకు అండగా నిలుస్తోంది కాబట్టి విజయం సాధిస్తామని నమ్ముతున్నాం. న్యాయం దక్కే వరకు మా నిరసన కొనసాగుతుంది' అని బజరంగ్, సాక్షి మలిక్, వినేశ్ ఫొగాట్ అన్నారు.

శ్రీకాంత్‌కు విదేశీ కోచ్



న్యూఢిల్లీ: వచ్చే ఏడాది జరిగే పారిస్ ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని భారత బ్యాడ్మింటన్ స్టార్ కిడాంబి శ్రీకాంత్ వ్యక్తిగత విదేశీ కోచ్‌ను నియమించుకున్నాడు. ఇండోనేసియాకు చెందిన వీంపి నహోర్ది ఇక నుంచి శ్రీకాంత్‌కు శిక్షణ ఇస్తాడు. 2021 డిసెంబర్‌లో భారత సింగిల్స్ ప్లేయర్లకు విదేశీ కోచ్‌గా ఉన్న అగుస్ ద్వి సాంతోసో తిరిగి వెళ్లిపోయాక భారత సింగిల్స్ ప్లేయర్లకు విదేశీ కోచ్ లేకుండా పోయాడు. కోచ్ కావాలని భారత స్పోర్ట్స్ అథారిటీకి గత జనవరిలో ప్రతిపాదన పంపించినా ఎలాంటి చర్యలు లేకపోవడం... ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ టోర్నీలు మొదలుకావడంతో తానే కోచ్‌ను నియమించుకున్నానని శ్రీకాంత్ తెలిపాడు.


భారత్‌కు క్లిష్టమైన 'డ్రా'

దోహా: ఏషియన్ కప్ పురుషుల ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో భారత జట్టుకు కఠినమైన 'డ్రా' ఎదురైంది. వచ్చే ఏడాది జనవరిలో ఖతర్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగనుంది. గ్రూప్ 'బి'లో ఆస్ట్రేలియా (ప్రపంచ 29వ ర్యాంక్), ఉజ్బెకిస్తాన్ (74వ ర్యాంక్), సిరియా (90వ ర్యాంక్) జట్లతో కలిసి భారత్ (101వ ర్యాంక్) ఉంది. వచ్చే ఏడాది జనవరి 12 నుంచి ఫిబ్రవరి 10 వరకు జరిగే ఈ టోర్నీలో మొత్తం 24 జట్లను ఆరు గ్రూప్‌లుగా విభజించారు. 67 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ టోర్నీలో భారత జట్టు 1964లో రన్నరప్‌గా నిలిచింది. ఆ తర్వాత భారత్ 1984లో, 2011లో, 2019లో ఈ టోర్నీకి అర్హత సాధించినా గ్రూప్ దశలోనే నిష్క్రమించింది.

జై జైస్వాల్...

47 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్స్‌లతో 98 నాటౌట్

- 9 వికెట్లతో రాజస్తాన్ ఘన విజయం
- ఈడెన్‌లో కోల్‌కతా చిత్తు
- చహల్‌కు 4 వికెట్లు



చహల్





యశస్వి జైస్వాల్

తొలి ఓవర్లో 6, 6, 4, 4, 2, 4... ఇలా దూకుడు మొదలు పెట్టిన యశస్వి జైస్వాల్ ఆగలేదు... తొలి 6 బంతుల్లో 26 పరుగులు రాబట్టిన అతను తర్వాతి 7 బంతుల్లో మరో 24 పరుగులు కొట్టేశాడు. అంతే...13 బంతుల్లో ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ ఫిఫ్టీతో కొత్త రికార్డు సృష్టించాడు. 3 ఓవర్లలోపే యశస్వి హాఫ్ సెంచరీ అయిపోయింది. మరో 3 ఓవర్లు ముగిసేసరికి జట్టు స్కోరు 78 పరుగులు. అక్కడే మ్యాచ్‌లో ఎవరు గెలవబోతున్నారో అర్థమైపోయింది! ఇక మిగిలింది యశస్వి ఎంత దూరం, ఎలా వెళతాడనేది... సెంచరీ వరకు చేరగలిగాడు కానీ రెండు పరుగుల తేడాతో శతకం చేజారింది. అయితేనేం ఐపీఎల్‌లో అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటి ఆడిన జైస్వాల్ రాజస్తాన్ జట్టును గెలిపించాడు... మరో ఎండ్‌లో కెప్టెన్ సామ్సన్ మెరుపు బ్యాటింగ్‌తో పని సులువైంది. రాజస్తాన్ 41 బంతులు మిగిలి ఉండగానే నైట్‌రైడర్స్‌ను చిత్తు చేసింది.

కోల్‌కతా: ఈడెన్ గార్డెన్స్‌లో రాజస్తాన్ పండగ చేసుకుంది. నైట్‌రైడర్స్ బ్యాటింగ్ చేసినంత సేపూ నెమ్మదిగా అనిపించిన పిచ్‌పైనే పరుగులు వరద పారించి కీలక విజయాన్ని అందుకుంది. గురువారం జరిగిన పోరులో రాజస్తాన్ 9 వికెట్ల తేడాతో కోల్‌కతాపై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. వెంకటేశ్ అయ్యర్ (42 బంతుల్లో 57; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) మినహా అంతా విఫలమయ్యారు. యుజువేంద్ర చహల్ 25 పరుగులకు 4 వికెట్లు పడగొట్టి కోల్‌కతాను కట్టడి చేశాడు. అనంతరం రాజస్తాన్ 13.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 151 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' యశస్వి జైస్వాల్ (47 బంతుల్లో 98 నాటౌట్; 12 ఫోర్లు, 5 సిక్స్‌లు), సంజూ సామ్సన్ (29 బంతుల్లో 48 నాటౌట్; 2 ఫోర్లు, 5 సిక్స్‌లు) చెలరేగి జట్టును లక్ష్యానికి చేర్చారు.

వెంకటేశ్ అయ్యర్ బ్యాటింగ్‌ను మినహాయిస్తే కోల్‌కతా ఇన్నింగ్స్ ఆసాంతం పేలవంగా సాగింది. వెంకటేశ్ కూడా మరీ విధ్వంసకరంగా ఆడకపోయినా... పరిస్థితిని బట్టి తనవంతు పాత్ర పోషించాడు. వెంకటేశ్ 42 బంతుల్లో 57 పరుగులు చేయగా ... ఇతర ఆటగాళ్లంతా కలిసి 78 బంతుల్లో 89 పరుగులు చేయగలిగారంటే అతని ఇన్నింగ్స్ విలువ తెలుస్తుంది.

ధనాధన్...

ఆశ్చర్యకరంగా పార్ట్‌టైమ్ బౌలర్, కోల్‌కతా కెప్టెన్ నితీశ్ రాణా మొదటి ఓవర్ వేశాడు. ఆ ఓవర్లో ఏకంగా 26 పరుగులు రాబట్టి ప్రత్యర్థిని యశస్వి కఠినంగా శిక్షించాడు. సమన్వయ లోపంతో జోస్ బట్లర్ (0) రనౌట్ కావడంతో రాయల్స్ తొలి వికెట్ కోల్పోయింది. అయితే జట్టుపై అది ఎలాంటి ప్రభావం చూపించలేదు. యశస్వి, సామ్సన్ కలిసి వేగం తగ్గకుండా ఇన్నింగ్స్‌ను నడిపించారు. వీరి షాట్లకు నైట్‌రైడర్స్ బౌలర్ల వద్ద సమాధానం లేకపోయింది. సామ్సన్ 16 పరుగుల వద్ద ఉన్నప్పుడు ఇచ్చిన క్యాచ్‌ను నేలపాలైంది. అనంతరం అనుకూల్ వేసిన ఓవర్లో 3 సిక్సర్లతో సామ్సన్ చెలరేగాడు. చివర్లో యశస్వి సెంచరీ విషయంలో కాస్త ఉత్కంఠ నెలకొంది. యశస్వి 94 పరుగుల వద్ద ఉండగా రాయల్స్‌కు 3 పరుగులు కావాలి. 13వ ఓవర్ చివరి బంతికి పరుగు తీయని సామ్సన్ సిక్సర్ కొట్టమన్నట్లుగా సైగ చేస్తూ యశస్వికి అవకాశం ఇచ్చాడు. అయితే తర్వాతి బంతికి ఫోర్ మాత్రమే రావడంతో యశస్వి 98 పరుగుల వద్ద ఆగిపోవాల్సి వచ్చింది. అయితే దానిని పట్టించుకోకుండా అతను విజయానందాన్ని ప్రదర్శించాడు.



1 ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా అర్ధ సెంచరీ చేసిన క్రికెటర్‌గా యశస్వి (13 బంతుల్లో) నిలిచాడు. గతంలో ఈ రికార్డు కేఎల్ రాహుల్, కమిన్స్ (14 బంతుల్లో) పేరిట ఉంది.

187 ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా చహల్ రికార్డు నెలకొల్పాడు. డ్వేన్ బ్రేవో (161 మ్యాచ్‌ల్లో 183 వికెట్లు) పేరిట ఉన్న రికార్డును చహల్ (143 బంతుల్లో 187 వికెట్లు) సవరించాడు.

ఐపీఎల్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	పా	నె.ర.
గుజరాత్	11	8	3	0	16	0.951
చెన్నై	12	7	4	1	15	0.493
రాజస్తాన్	12	6	6	0	12	0.633
ముంబై	11	6	5	0	12	-0.255
లక్నో	11	5	5	1	11	0.294
బెంగళూరు	11	5	6	0	10	-0.345
కోల్‌కతా	12	5	7	0	10	-0.357
పంజాబ్	11	5	6	0	10	-0.441
హైదరాబాద్	10	4	6	0	8	-0.472
ఢిల్లీ	11	4	7	0	8	-0.605

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు పా-పాయింట్లు, నె.ర.-నెట్ రన్‌రేట్

ఐపీఎల్‌లో నేడు

ముంబై × గుజరాత్ (రాత్రి గం. 7:30 నుంచి)

స్టార్ స్పోర్ట్స్, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

స్కోరు వివరాలు

కోల్‌కతా నైట్‌రైడర్స్ ఇన్నింగ్స్: జేసన్ రాయ్ (సి) హెట్‌మైర్ (బి) బౌల్ట్ 10; గుర్బాజ్ (సి) సందీప్ శర్మ (బి) బౌల్ట్ 18; వెంకటేశ్ (సి) బౌల్ట్ (బి) చహల్ 57; నితీశ్ రాణా (సి) హెట్‌మైర్ (బి) చహల్ 22; రసెల్ (సి) అశ్విన్ (బి) ఆసిఫ్ 10; రింకూ సింగ్ (సి) రూట్ (బి) చహల్ 16; శార్దుల్ (ఎల్బీ) (బి) చహల్ 1; అనుకూల్ (నాటౌట్) 6; నరైన్ (సి) రూట్ (బి) సందీప్ 6; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 149. వికెట్ల పతనం:** 1-14, 2-29, 3-77, 4-107, 5-127, 6-129, 7-140, 8-149. **బౌలింగ్:** బౌల్ట్ 3-0-15-2, సందీప్ శర్మ 4-0-34-1, అశ్విన్ 4-0-32-0, రూట్ 2-0-14-0, యజువేంద్ర చహల్ 4-0-25-4, ఆసిఫ్ 3-0-27-1.

రాజస్తాన్ రాయల్స్ ఇన్నింగ్స్: యశస్వి (నాటౌట్) 98; బట్లర్ (రనౌట్) 0; సామ్సన్ (నాటౌట్) 48; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (13.1 ఓవర్లలో వికెట్ నష్టానికి) 151. వికెట్ల పతనం:** 1-30. **బౌలింగ్:** నితీశ్ రాణా 1-0-26-0, హర్షిత్ రాణా 2-0-22-0, శార్దుల్ ఠాకూర్ 1.1-0-18-0, వరుణ్ చక్రవర్తి 3-0-28-0, సునీల్ నరైన్ 2-0-13-0, సుయశ్ 3-0-22-0, అనుకూల్ 1-0-20-0.

సినిమా

ఆ విషయం ఓ సవాల్‌గా మారింది

\- నాగచైతన్య

"ఓ నటుడుగా నన్ను నేనెప్పుడూ విమర్శించుకుంటూనే ఉంటాను... అభినందించుకోను. ఎప్పటికప్పుడు తప్పులు వెతుకుతూనే ఉంటాను.. నటుడిగా నన్ను నేను మెరుగుపరచుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని భావిస్తున్నాను" అని అన్నారు నాగచైతన్య. వెంకట్ ప్రభు దర్శకత్వంలో నాగచైతన్య, కృతీ శెట్టి హీరో హీరోయిన్లుగా నటించిన ద్విభాషా (తెలుగు, తమిళం) చిత్రం 'కస్టడీ'. పవన్‌కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో నాగచైతన్య చెప్పిన విశేషాలు.



- తమిళ చిత్రం 'మానాడు' విడుదల కాకముందే వెంకట్ ప్రభుగారు నాకు 'కస్టడీ' స్టోరీ చెప్పారు. అయితే 'మానాడు' విడుదలై, హిట్ సాధించిన తర్వాత, ఈ సినిమానే మేం తెలుగులో రీమేక్ చేస్తే బాగుంటుందన్నట్లుగా కొందరు నిర్మాతలు అభిప్రాయపడ్డారు. కానీ 'కస్టడీ' స్టోరీ నన్ను ఎగ్జయిట్ చేసింది. పైగా ప్రీ ప్రొడక్షన్ వర్క్ కొంతవరకు పూర్తయింది. దీంతో 'కస్టడీ'ని సెట్స్‌పైకి తీసుకెళ్లాం. ఈ సినిమాలో భాగంగా కొందరు పోలీసులను కలిశాను. వారి కథలు నన్ను చాలా ఇన్‌స్పైర్ చేశాయి.
- ఈ సినిమాలో నేను పోలీస్ కానిస్టేబుల్ శివ పాత్ర చేశాను. నా కెరీర్‌లో ఎప్పుడూ చేయనటువంటి కొన్ని కొత్త యాక్షన్ సీక్వెన్స్‌లను ఈ సినిమా కోసం చేశాం. కథ రీత్యా ఈ తరహా యాక్షన్ సీక్వెన్స్‌లు అవసరం అయ్యాయి. అయితే కొన్ని యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కోసం కొంత రిహార్సల్స్ చేశాం. ఈ సినిమాలోని వాటర్ సీక్వెన్స్ కోసం మూడు రోజులు రిహార్సల్స్ చేసి, దాదాపు 15 రోజులు షూట్ చేశాం. ఈ ఎపిసోడ్ ఓ హైలైట్‌గా ఉంటుంది.
- సినిమా మొదలైన తొలి ఇరవై నిమిషాలు కూల్‌గా ఉంటుంది. ఎప్పుడైతే స్క్రీన్‌పైకి అరవింద్ స్వామిగారు వస్తారో అప్పట్నుంచి స్టోరీ మలుపు తీసుకుని ఆడియన్స్‌ను స్క్రీన్‌పై నుంచి చూపు తిప్పుకోనివ్వకుండా చేస్తుంది. ఈ చిత్రంలో శరత్ కుమార్, అరవింద్ స్వామి, ప్రియమణి వంటి సీనియర్స్ నటించారు. వారి నుంచి నేను కొన్ని విషయాలు నేర్చుకున్నాను. ఇచ్చిన డైలాగ్స్‌ను తనదైన స్టైల్లో ఇంప్రూవ్ చేసి చెబుతుంటారు అరవింద్ స్వామి గారు. ఇది నాకు చాలా కొత్తగా అనిపించింది. వెంకట్‌గారు ఏ స్క్రిప్ట్ అయితే నాకు చెప్పారో అదే తీశారు. ఆయన స్క్రీన్‌ప్లే స్టయిల్ తెలుగు ప్రేక్షకులకు కొత్తగా ఉంటుంది. ఈ చిత్రంలో కమర్షియల్ ఎలిమెంట్స్ స్టోరీకి తగ్గట్లుగానే ఉంటాయి. ఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడా ఉన్నాయి. అవుట్‌పుట్ పట్ల చాలా నమ్మకంతో ఉన్నాను. పోలీస్ బ్యాక్‌డ్రాప్ సినిమాల్లో నాకు 'ఘర్షణ', నాన్నగారి 'శివమణి', 'జేమ్స్ బాండ్' యాక్షన్ ఫ్రాంచైజీ చిత్రాలు ఇష్టం.
- నిర్మాత శ్రీనివాసా చిట్టూరిగారు సెట్స్‌లో కూల్‌గా ఉంటారు. 'కస్టడీ' నా కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో నిర్మించబడింది. ఈ సినిమా 1990 బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుంది. ఇళయరాజాగారు, యువన్ శంకర్‌రాజాగార్లు ఇచ్చిన మ్యూజిక్ 'కస్టడీ'కి ప్లస్. 'కస్టడీ'ని వేరే సినిమాతో పోల్చవద్దు. 'కస్టడీ' చిత్రం 'కస్టడీ'యే.
- నేను తెలుగు డబ్బింగ్ కోసం దాదాపు పది రోజులు తీసుకుంటాను. కానీ తమిళ 'కస్టడీ' సినిమాకు డబ్బింగ్ పూర్తి చేయడానికి నెలరోజుల టైమ్ పట్టింది. నా సొంత వాయిస్ అయితే ఆడియన్స్‌కు యాక్టర్‌గా చేరువ కావొచ్చు. మన పెర్ఫార్మెన్స్ కూడా మెరుగ్గా కనిపిస్తుంది. అందుకే తమిళంలో డబ్బింగ్ చెప్పాను.
- నేను ఫలానా రకమైన సినిమాలు చేస్తేనే ఆడియన్స్‌కు నచ్చుతాయని అదే ట్రాక్‌లోకి వెళితే ఓ యాక్టర్‌గా అది నా బలహీనత అవుతుంది. ఈ విషయంలో నన్ను నేను కన్విన్స్ చేసుకోలేను. గతంలో నేను చేసిన కొన్ని లవ్‌స్టోరీలు వర్కౌట్ అయ్యాయి. అలా అని అవే సినిమాలు చేస్తుంటే ఓ యాక్టర్‌గా ఎదగలేను. చైతన్య ఎలాంటి సబ్జెక్ట్ అయినా బాగా చేస్తాడని ఆడియన్స్‌తో అనిపించుకోవాలి.
- ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేక్షకులకు ఏ రకమైన సినిమాలు నచ్చుతున్నాయో తెలుసుకోవడం చాలెంజ్‌లా మారింది. కానీ ఆడియన్స్‌కు నచ్చే సినిమా ఇస్తే వారి ఆదరణ ఓ రేంజ్‌లో ఉంటుంది.
- నా తర్వాతి ప్రాజెక్ట్ గురించి త్వరలో అధికారికంగా చెబుతాను. 'ధూత' వెబ్ సిరీస్ రిలీజ్ అమెజాన్ చేతిలో ఉంది. ఈ ఏడాదే స్ట్రీమింగ్ స్టార్ట్ కావొచ్చు.

మా తాతగారు, నాన్నగారు గొప్ప గొప్ప సినిమాలు చేశారు. కొన్ని స్టాండర్డ్స్ క్రియేట్ చేశారు. కొందరు వారితో మాకు పోలికలు పెడుతుంటారు. అయితే ఈ విషయాన్ని నేను ఓ ప్రెజర్‌లా తీసుకోను. చాలెంజ్‌లా స్వీకరించి, నన్ను నేను ప్రూవ్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటాను. ఆ స్థాయికి నేను రీచ్ అవుతానా? లేదా అనేది నాకు తెలియదు. కానీ నా శక్తివంచన లేకుండా కష్టపడుతూనే ఉంటాను.

నా గురించిన కొన్ని వార్తలు వస్తూనే ఉన్నాయి (విడాకుల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ..). డిఫరెంట్ వార్తలు రాస్తున్నారు. కానీ ఆడియన్స్ ఫూల్స్ కాదు. తెలివైనవారు. ఏది జెన్యూన్ న్యూస్.. ఏది కాదనేది వారికి తెలుసని అనుకుంటున్నాను. నేను అయితే నవ్వుకుని వదిలేస్తున్నాను.


గేమ్ స్టార్ట్

'ది కేరళ స్టోరీ' వంటి వివాదాత్మక సినిమా తర్వాత హీరోయిన్ అదా శర్మ ఓ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. 'హేట్ స్టోరీ 2' ఫేమ్ విశాల్ పాండ్య దర్శకత్వంలో శ్రేయాస్ తల్పాడే హీరోగా నటిస్తున్న చిత్రం 'ది గేమ్ ఆఫ్ గిర్గిట్'. ఈ చిత్రంలో అదా శర్మ నటిస్తున్నట్లు చిత్రయూనిట్ గురువారం ప్రకటించింది. ఇటీవల కాలంలో యువతలో బాగా ప్రాచుర్యం పొందిన 'బ్లూ వేల్ గేమ్' (బ్లూ వేల్ ఛాలెంజ్) నేపథ్యంలో థ్రిల్లర్‌గా ఈ కథ సాగుతుంది. ఇందులో అదా శర్మ పోలీస్ పాత్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ– ''గతంలో 'కమాండో' సినిమాలో భావనా రెడ్డి అనే పోలీస్ పాత్ర చేశాను. ఆ పాత్ర మంచి ప్రజాదరణ పొందింది. ఇప్పుడు 'ది గేమ్ ఆఫ్ గిర్గిట్'లో గాయత్రీ భార్గవ్ అనే పోలీస్ పాత్ర చేస్తున్నాను. నా పాత్ర సరదాగా, విభిన్నంగా ఉంటుంది'' అన్నారు.



● అదాశర్మ

ఓ సరదా ప్రయాణం



● నాగశౌర్య

నాగశౌర్య హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రంగబలి'. ఈ చిత్రం ద్వారా పవన్ బాసం శెట్టి దర్శకునిగా పరిచయమవుతున్నారు. ఎస్‌ఎల్‌వీ సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న 'రంగబలి'ని జూలై 7న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. నాగశౌర్య ట్రెండీ గెటప్‌లో కనిపిస్తున్న ఓ పోస్టర్ ద్వారా రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. ''పల్లెటూరి నేపథ్యంలో సాగే కథతో 'రంగబలి' ఫన్ రైడ్ (సరదా ప్రయాణం) గా ఉండబోతోంది. ఇందులో నాగశౌర్య విభిన్నమైన పాత్రలో కనిపించనున్నారు.. ఇందుకు ప్రత్యేకంగా మేకోవర్ అయ్యారు. ఈ సినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. హీరోయిన్, ఇతర వివరాలను త్వరలోనే తెలియజేస్తాం'' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: పవన్ సీహెచ్, కెమెరా: దివాకర్ మణి.

హ్యాపీ ఎండింగ్

యశ్ పూరి, అపూర్వ రావు జంటగా నటించిన చిత్రం 'హ్యాపీ ఎండింగ్'. కౌశిక్ భీమిడి దర్శకత్వంలో హామ్స్ టెక్ ఫిల్మ్స్, సిల్లీ మాంక్స్ పతాకాలపై రూపొందిన ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ''అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా ఈ సినిమా ఉంటుంది'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. అజయ్ ఘోష్, విష్ణు ఓయ్, ఝాన్సీ, అనిత చౌదరి, హర్ష రోషన్, జియా శర్మ నటించిన ఈ సినిమాకు సంగీతం: రవి నిడమర్తి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కిరణ్ రామానుజం.



● యశ్ పూరి

ప్రపంచంలో జరుగుతున్నదే మళ్ళీ పెళ్లిలో చూపిస్తున్నాం

\- వీకే నరేశ్

''ఓ మనిషి చావు చివరి దశలో ఉన్నప్పుడు చేయాల్సిన పనులు ఏవైనా మిగిలి ఉన్నాయా? ఏమైనా ప్రదేశాలను చూడాలనుకుని చూడలేక పోయామా? మనవల్ల ఎవరికైనా అన్యాయం జరిగిందా? అనే మూడు అంశాల గురించి ఓసారి ఆలోచిస్తాడు. కానీ ఏ మనిషి జీవితంలో అయినా ఈ మూడు ఆశలు తీరనవిగా ఉండకూడదు. ఇదే 'మళ్ళీ పెళ్లి' సినిమా బేసిక్ కాన్సెప్ట్'' అన్నారు నటుడు వీకే నరేశ్. ఎమ్ఎస్. రాజు దర్శకత్వంలో వీకే నరేశ్, పవిత్రా లోకేశ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మళ్ళీ పెళ్లి'. విజయకృష్ణా మూవీస్ పతాకంపై వీకే నరేశ్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 26న విడుదల కానుంది. గురువారం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ప్రెస్‌మీట్‌లో విజయకృష్ణా మూవీస్ లోగోను వీకే నరేశ్, పవిత్రాలు రీ లాంచ్ చేశారు. ఎమ్ఎస్ రాజు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా వీకే నరేశ్ మాట్లాడుతూ– ''ప్రపంచంలో జరుగుతున్న అంశాలనే ఈ చిత్రంలో బోల్డ్‌గా చూపించాం. ఇది నా జీవితానికి సంబంధించిన సబ్జెక్ట్ కాదు'' అని అన్నారు. ''సినిమాలో ఉన్నట్లే జీవితంలో కూడా ఫస్టాఫ్, సెకండాఫ్ ఉంటాయి. ఎవరైనా సెకండాఫ్ చాలా బాగుండాలని కోరుకుంటారు.. అదే 'మళ్ళీ పెళ్లి' కాన్సెప్ట్. ఆడియన్స్‌ను చీట్ చేయడం లేదు. తప్పుని తప్పుగానే చూపిస్తున్నాం.'' అన్నారు ఎమ్ఎస్ రాజు. ''ఈ సినిమాలో నటిస్తున్నప్పుడు ఎమ్ఎస్ రాజుగారి నుంచి చాలా నేర్చుకున్నాను'' అన్నారు పవిత్రా లోకేశ్. ఈ కార్యక్రమంలో సంగీతదర్శకులు సురేష్ బొబ్బిలి, అరుల్‌దేవ్, ఎడిటర్ జునైద్ తదితరులు పాల్గొన్నారు.



● నరేశ్, పవిత్రా లోకేశ్, ఎమ్ఎస్ రాజు

వాస్తవ ఘటనతో...

ఇషాన్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'అంతం కాదిది ఆరంభం'. శక్తి మహేంద్రా, నిష్మా, ప్రణాళి హీరోయిన్స్. ప్రభు పాల్‌రాజ్, సిరాజ్ నిర్మించారు. ఈ చిత్రం మోషన్ పోస్టర్‌ని డైరెక్టర్ దశరథ్ విడుదల చేసి, మాట్లాడుతూ– ''తమిళనాడులోని పొల్లాచ్చిలో జరిగిన ఓ వాస్తవ ఘటన ఆధారంగా ఈ సినిమా తీశారు. తమని ట్రాప్ చేసి, నగ్న వీడియోలు తీసి వాట్సప్ గ్రూపుల్లో షేర్ చేసిన వ్యక్తిని బాధిత అమ్మాయిలు ఎలా పట్టుకున్నారు? అనేదే ఈ చిత్రకథ'' అన్నారు. సిరాజ్ మాట్లాడుతూ– ''ప్రస్తుత సమాజంలో జరుగుతున్న వాస్తవ ఘటనలతో ఇషాన్ ఈ చిత్రాన్ని చక్కగా తెరకెక్కించాడు'' అన్నారు. సంగీత దర్శకుడు వినోద్ యాజమాన్య, రచయిత రాంబాబు గోసాల, షేర్ స్టూడియో అధినేత దేవీ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: టి. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కర్రి మోహన్.



● నిష్మా, ఇషాన్, శక్తి

హీరో ఆఫ్ ఇండియా!



● అంకిత, కిశోర్

కిశోర్ తేజ, అంకిత మూలేర్ జంటగా ఆకుల రాఘవ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'హీరో ఆఫ్ ఇండియా'. తుమ్మలపల్లి రామసత్య నారాయణ నిర్మించిన ఈ సినిమా త్వరలో రిలీజ్ కానుంది. ఈ చిత్రం ట్రైలర్‌ను తెలంగాణ ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్ లాంచ్ చేశారు. జె. భానుప్రసాద్ స్వరపరచిన మొదటి పాటని తెలుగు ఫిలిం చాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి, రెండో పాటని నిర్మాత సాయి వెంకట్ లాంచ్ చేశారు. ''తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, అమెరికాలోనూ మా సినిమాను రిలీజ్ చేస్తున్నందుకు హ్యాపీ'' అన్నారు తుమ్మలపల్లి రామసత్యనారాయణ.